కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 29, ఆగష్టు 2025 | 16 పేజీలు






# మామ.. అల్లుళ్లు...

## ఒకరు స్వాతి ముత్యం... మరొకరు ఆణిముత్యం

- తెలంగాణ రాష్ట్రానికి ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణవాయువు
- కూలిన ప్రాజెక్టుకు, నిలబడిన ప్రాజెక్టుకు చాలా తేడా ఉంది
- శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్

2 లో..

గోదావరిఖని, ప్రభాతవార్త. గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణవాయువు లాంటిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సిఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లాలోని గోలివాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్‌కు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అంతర్గాంలోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పరిశీలించారు.

## ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి..

- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- నది భారీగా ప్రవహిస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలి
- అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలి
- ఇక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలి
- ఆస్తి ప్రాణనష్టం జరగకుండా చర్యలు వేగంగా చేపట్టాలి
- ప్రభుత్వం ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుంది
- మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- గోదావరి నదితో పాటు పాలు పరిశీలించిన మంత్రి అధికారులకు కీలక సూచనలు

2వ పేజీలో...



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో బుధవారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. అధికారులు ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు సత్వరమే స్పందించాలని ఆదేశించారు. ఎలాంటి ఆస్తి ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వస్తున్న భారీ వరద దృష్ట్యా గురువారం ధర్మపురి గోదావరి నది, ధర్మపురి మండలం నేరెళ్లలోలో జగిత్యాల మండలం అనంతారం బ్రిడ్జి రాయికల్ మండలం రామోజీపేట బ్రిడ్జి ఇటిక్యాలలో లో లెవెల్ బ్రిడ్జి ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు.

## అన్నా.. బాగున్నావా..!!



నర్మాల వరద బాధితుల పరామర్శలో నేతల అభివాదం ఒకరినొకరు పలకరింపు

## రాష్ట్రం వరదల్లో ఉంటే ముఖ్యమంత్రికి మూసి సుందరీకరణ ముఖ్యమా!!



బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

గంభీరావుపేట, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలు వరదల్లో చిక్కుకొని అల్లాడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రికి మూసి సుందరీకరణ ముఖ్యమా అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. 2వపేజీలో

## హుజురాబాద్ బల్దియా కార్యాలయంలో కమీషనర్ పెండ్లి రోజు వేడుకలు

సర్వత్రా విమర్శల వెల్లువ...



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రంలో గత మూడు, నాలుగు రోజులుగా దంచికొడుతున్న వర్షంతో రాష్ట్ర ప్రభుత్వం, ఆయా జిల్లాల అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో సతమతమవుతుంటే కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి ఆదేశాలు పక్కనపెట్టి గురువారం ఆఫీస్ సమయంలో హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ కేంసారపు సమ్మయ్య కమీషనర్ కార్యాలయంలోనే తన వివాహ వేడుకల సందర్భంగా 16వపేజీలో

# మామ, అలుళ్లు ఒకరు స్వాతి ముత్యం... మరొకరు ఆణిముత్యం

## తెలంగాణ రాష్ట్రానికి ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణవాయువు

## కూలిన ప్రాజెక్టుకు, నిలబడిన ప్రాజెక్టుకు చాలా తేడా ఉంది

## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన సిఎం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**గోదావరిఖని, ప్రభాతవార్త.** గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణవాయువు లాంటిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సిఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లాలోని గోలివాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్‌కు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. !!అనంతరం అంతర్గాంలోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. 20 టిఎంసి సామర్థ్యానికి 145.91 మీటర్ల స్థాయిలో ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 14.6722 టిఎంసిల నీరుందని సిఎంకు తెలిపారు. ఎగువ నుంచి 5,77,398 క్యూసెక్‌ల నీరు ఇన్‌ఫ్లో అవుతుండగా, 38 గేట్లు ఎత్తి దిగువకు 5,77,096 నీటిని ఔట్ ఫ్లో చేస్తున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని, కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిరదని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా ? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సిఎం... సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుళ్లు ఒకరు స్వాతిముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల... మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుక ుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ !!పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత !!ఇంజనీరింగ్ అధికారులకు !!సూచించారు. వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. !!గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్ధరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సిఈ సుధాకర్ రెడ్డి, ఎస్ఈ శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీఓ గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి

*లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి*

*గోదావరి నది భారీగా ప్రవహిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలి..*

*అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలి..*

*ఇక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలి..*

*ఆస్తి ప్రాణనష్టం జరగకుండా చర్యలు వేగంగా చేపట్టాలి..*

*ప్రభుత్వం ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుంది..*

*రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..*

*గోదావరి నది తో పాటు పాలు పరిశీలించిన మంత్రి..*

*అధికారులకు కీలక సూచనలు..*

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లాలో బుధవారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.అధికారులు ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు సత్వరమే స్పందించాలని ఆదేశించారు. ఎలాంటి ఆస్తి ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వస్తున్న భారీ వరద దృష్ట్యా గురువారం ధర్మపురి గోదావరి నది, ధర్మపురి మండలం నేరెళ్లలో లో జగిత్యాల మండలం అనంతారం బ్రిడ్జి రాయికల్ మండలం రామోజీపేట బ్రిడ్జి ఇటిక్యాలలో లో లెవెల్ బ్రిడ్జి ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రజలను అలర్ట్ గా ఉంచాలని అధికారులకు సూచించారు. ముందు జాగ్రత్తగా చెప్పడాల్సిన చర్లపై మంత్రి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎస్ ఆర్ ఎస్ పి నుండి 39 గేట్లు నుండి.నీటిని గోదావరి నదిలోకి వదిలారనీ పేర్కొన్నారు. కడెం ప్రాజెక్టు నుండి 6 గేట్ల ద్వారా గోదావరి నదిలోకి నీటిని వదిలారనీ, గోదావరి నది భారీగా నీటి ప్రవాహం వస్తున్నందున గోదావరి నది తీర ప్రాంతాలలో లోతంటూ తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎస్ ఆర్ ఎస్ పి. మరియు కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరిలోకి నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున గోదావరిలో భారీగా వరద వస్తున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగంతో తో కలిసి గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించామని తెలిపారు.. గత 15 రోజులుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరద పై రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించడం జరిగిందని,ప్రజలు ఎవ్వరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని,ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు,పోలీసులు అందుబాటులో ఉంటారని, అధికారులకు కూడా తీర ప్రాంత ప్రజలు సహకరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కడ ఏ అవసరం వచ్చినా అధికారులను తమను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, నీటిపారుదల శాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవో తహసీల్దారులు, పోలీస్ సిబ్బంది సిఐఎస్ఐ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# అన్నా.. బాగున్నావా..!!

## నర్మాల వరద బాధితుల పరామర్శాలో నేతల అభివాదం!!

### ఒకరినొకరు పలకరింపు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాల్లో నిత్యం ఒకరినొకరు మాటలు తూటాలు సంధించుకునే నాయకులు ఒకరినొకరు పలకరించుకు న్నారు. అన్నా బాగున్నావా అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కాన్వయ వద్దకు వచ్చి రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆత్మీయంగా పలకరించారు. గంభీరావ ుపేట మండలం నర్మాల ప్రాజెక్టు వరదలో బాధితులు చిక్కుకొని గురు వారము పరామర్శించడానికి రాగా వారు ఇరువురు ఎదురుపడ్డారు. బండి సంజయ్ ను చూడగానే ఆయన కాన్వాయ్ వద్దకు కేటీఆర్ వచ్చారు. వాహనం దిగి కేటీఆర్ వద్దకు వచ్చిన బండి సంజయ్ అభివాదం చేశారు. బాగున్నారా? అంటూ ఒకరికొకరు పలకరించుకున్నారు. కష్టపడుతున్నా వంటూ కేటీఆర్ ఈ సందర్భంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి మాట్లాడా రు. నిన్నటి నుండి నిరంతరం నర్మాల బాధితులను కాపాడేం దుకు సంజయ్ చేసిన ప్రయత్నాలను అభినందించారు. కాసేపు వారు ముచ్చ టించుకున్నారు. అనంతరం కేటీఆర్ వరద బాధితులను పరామర్శిం చడానికి వెళ్లిపోయారు. ఇరువురు నేతలు ఒకే దగ్గర కలిసి మాట్లాడు కోవడం అక్కడ సందడి వాతావరణం కనిపించింది.

# రాష్ట్రం వరదల్లో ఉంటే ముఖ్యమంత్రికి మూసి సుందరీకరణ ముఖ్యమా!!

### బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలు వరదల్లో చిక్కుకొని అల్లాడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రికి మూసి సుందరీకరణ ముఖ్యమా అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు వరదల్లో చిక్కుకున్న రైతులను ఆయన గురువారము పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి పట్టణానికి ఆకాశమార్గం ద్వారా తప్ప రోడ్డు మార్గం ద్వారా వెళ్లలేని పరిస్థితి నేడు లేదన్నారు. అంతా ఉధృతిగా ప్రవహిస్తున్న పల్వంచ, కూడెల్లి, మరోవైపు మానేరు పొంగి ప్రవహించి పెద్ద విపత్తు జరిగిందన్నారు. మరో నాలుగు రోజులు వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది అన్నారు. ఇంత జరిగి రాష్ట్ర ప్రజలు అవస్థలో ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నిన్నటి రోజున మూసి సుందరీకరణ పై రివ్యూ చేసినట్లు, ఈరోజు రాష్ట్రానికి ఒలంపిక్స్ ఎలా తేవాలి రివ్యూ జరిపినట్లు వార్తల ద్వారా తెలుస్తుందన్నారు. రోమ్ నగరం తగలడుతుంటే చక్రవర్తి ఫిడెల్ వాయించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం వరదల్లో ఉంటే మూసి సుందరీకరణ, ఒలంపిక్స్ ముఖ్యమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వరద ఉధృతికి ఆస్తి నష్టం, పంట నష్టం ఎంతమంది విపత్తులో ఉన్నదనేది ముఖ్యమన్నారు. గత ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో రాష్ట్రంలోని భూపాల్ పల్లి, మంచిర్యాల జిల్లాల్లో సామాన్యులు విపత్తులో ఇరుక్కుంటే వెంట వెంటనే హెలికాప్టర్ లను పంపి సామాన్యుల ప్రాణాలు కాపాడడం జరిగిందన్నారు. కానీ నేడు మన రాష్ట్రానికి సంబంధించిన హెలికాప్టర్లు బీహార్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం మరియు ఎక్కడెక్కడో తిరుగుతున్నాయని ఆరోపించారు. సామాన్యులకు మాత్రం అందుబాటులో లేవని అన్నారు. ఆయన వెంట కేడీసీసీ చైర్మన్ కొండూరు రవీందర్రావు, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా రక్షణే ధ్యేయంగా పని చేయాలి





**-అధికారులంతా అలర్టుగా ఉండాలి**
**-ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలి**
**-లోతట్టు ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అలెర్ట్ గా ఉండాలని ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ధర్మాపురి గోదావరి నది తీరాన్ని పర్యటించారు. అనంతరం కలెక్టర్.. ఎస్పీ కలిసి ధర్మపురి గోదావరి నది పరిసరాలు, రాయపట్నం బ్రిడ్జి, నేరెళ్ల లో లెవెల్ వంతెన, జగిత్యాల మండలం అనంతారం బ్రిడ్జి, అలాగే రాయికల్ మండలంలోని రామోజీపేట, మైతాపూర్, ఇటిక్యాల లో లెవెల్ వంతెనలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. అధికారులతో మాట్లాడిన కలెక్టర్ వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాల స్థితిపై సమాచారం సేకరించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంతెనలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలంతా ఇలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలందరికీ నిరంతరం జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులంతా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఎక్కడ ఎలాంటి తప్పిదాలకు చోటు ఇవ్వకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ మండల తహసిల్దార్లు మరియు ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్పీ కెనాల్‌లో యువకుడి గల్లంతు





**-పండగ పూట కుటుంబంలో విషాదం**
**-మాజీ జెడ్పీటీసీ కుటుంబసభ్యులను పరామర్శించిన మంత్రి అడ్లూరి, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మెట్‌పల్లి, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా మెటుపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన మెట్పల్లి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కాటిపెల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి ల కుమారుడు శ్రీకర్ రెడ్డి ఎస్ఆర్ఎస్పీ కెనాల్ లో గల్లంతవడం పట్ల, పండగ పూట వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. గ్రామస్తులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. శ్రీనివాస్ రెడ్డి పెద్ద కుమారుడు శ్రీకర్ రెడ్డి(28) బుధవారం వినాయక చవితి సందర్భంగా ట్రాక్టర్ లో మిత్రులతో కలిసి వినాయక విగ్రహాన్ని తీసుకువచ్చి వారి పౌల్ట్రీ ఫామ్ లో దించారు. తదనంతరం వినాయక మండపానికి మరోచోటు నుండి టేబుల్ తీసుకొచ్చేందుకు ట్రాక్టర్లో వెళుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి ఎస్ఆర్ఎస్పీ కెనాల్ లో పడిపోగా.. ఈప్రమాదంలో మిట్టపెల్లి రాజు, ఇల్లెందుల రమణ అనే యువకులు ప్రమాదం నుండి బయటపడగా.. శ్రీకాంత్ రెడ్డి కెనాల్ లో గల్లంతయ్యారు. కెనాల్ లో పడ్డ ట్రాక్టర్ ను క్రేన్ సహాయం తో బయటకు తీశారు, కెనాల్ వెంబడి గురువారం రాత్రి వరకు వెతికినా.. శ్రీకర్ రెడ్డి ఆచూకీ లభ్యం కాకపో వడంతో.. ఎలాగయినా తిరిగి వస్తాడని శ్రీకర్ రెడ్డి భార్య రాణి, ఇద్దరు కుమారులు, తల్లిదండ్రులు రాధ శ్రీనివాస్ రెడ్డి లు బిక్కుబిక్కు మంటూ వేచి చూడటం చూపరుల హృదయాలను కలచివేసింది. కాగా కెనాల్ లో గల్లంతైన కుమారుడి ఆచూకీ కోసం కన్నీరు మున్నీరు అవుతున్న శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను వారి స్వగృహం పెద్దాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు, మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి లతో కలిసి గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు వేర్వేరుగా శ్రీనివాస్ రెడ్డి ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. పండగ వేళ ఈసంఘటన జరగడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్, ఫైర్, గజ ఈతగాళ్ళ చే గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఆయన తెలిపారు. వర్షాలు ఎక్కువగా కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అనుకుంటేనే ప్రజలు బయటకు రావాలని ఆయన కోరారు. మంత్రి వెంట మెట్పల్లి రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస్, కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జీవాకర్ రెడ్డి, మెట్పల్లి డీఎస్పీ రాములు, కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల గంగాధర్, జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, అల్లూరి మహేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్**

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని కమునూర్ గ్రామంలో నిరుపేదలకు నిరుపేదలకు మంజూరైన సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ అందజేశారు. దొంతపూర్ గ్రామానికి చెందిన పోగుల మల్లేష్ కు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూపాయలు 60 వేల విలువ గల చెక్కును మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారునికి అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని సీఎం సహాయ నిధి ద్వారా ఎంతోమంది నిరుపేదలు తమ గ్రామంలో లబ్ధి పొందారని తెలిపారు. సీఎం సహాయనిధి చెక్కు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మంజూరు కొరకు కృషిచేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మరియు మండల కాంగ్రెస్ నాయకులు కమునూర్ గ్రామ కాంగ్రెస్ నాయ కులకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## టమాటా తరలిస్తున్న వాహనం బోల్తా

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలం గైదిగుట్టతండా గ్రామా శివారులో టమాటా తరలిస్తున్న వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కన బోల్తా పడింది. దీంతోఅందులో ఉన్న టమాటాలు మొత్తం పడిపోయాయి. మహారాష్ట్ర రాష్ట్రం నుండి సిరిసిల్ల జిల్లా కేంద్రానికి టమాట లోడుతో వస్తున్న బొలెరో వాహనం బుధవారం ఉదయం గైదిగుట్టతండా గ్రామ శివారులో ప్రమాదవశాత్తు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన పత్తి చేనులో బోల్తాపడింది. ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతోబయటపడ్డాడు.

## పురుగుల మందు తాగి వివాహిత మృతి

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చెంజర్ల గ్రామానికి చెందిన గొల్లన సమత (26) అనే వివాహిత హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు శుక్రవారం తెలిపారు. చెంజర్ల గ్రామానికి చెందిన అనిల్ భార్య మమత మూడు రోజుల క్రితం ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడింది. పరిస్థితి విషమించడంతో సమతను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ సమత మృతి చెందింది. మృతురాలికి భర్త అనిల్, ఇద్దరు కుమారులు ఉన్నారు. వివాహిత మృతికి గల కారణాలు తెలియ రాలేదు. పోలీసులు దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## పిడుగు పడటంతో విద్యుత్ సామాగ్రి దగ్ధం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం నుండి ఉరుములు మెరుపులతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో పాటు పిడుగు పడటంతో మండల కేంద్రంలోని ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. బుధవారం మధ్యాహ్న నుండి సాయంత్రం వరకు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వర్షంతో పాటు భారీ శబ్దంతో మండల కేంద్రానికి చెందిన సిరికొండ శ్రీనివాస్ ఇంటిపై పిడుగు పడింది. దీంతో ఇంటిలోని విద్యుత్ సామాగ్రి ఫ్రిడ్జ్, టీవీ, ఇంటి వైరింగ్, స్విచ్ బోర్డులు పూర్తిగా కాలిపోయాయి. ఇంటి గోడలు పగుల్లు ఏర్పడ్డాయి. చుట్టుపక్కల ఇళ్లలోని సిరికొండ రాజేశం, తిరుపతి, వెంకటేష్, ల ఇండ్లలో ఫ్యాన్లు, టీవీలో కాలిపోయాయి. వినాయక చవితి కావడంతో అందరూ పూజా కార్యక్రమాలకు వెళ్లారు ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. సుమారు లక్ష పైన నష్టం జరిగినట్టు శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## ఉరివేసుకొని యువతి ఆత్మహత్య

**-బండపల్లిలో ఘటన**

చందుర్తి ఆగస్టు28: ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఓ యువతి గురువారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నేరెళ్ల తిరుపతి వనిత దంపతుల కుమార్తె పూజిత(21) సంవత్సర క్రితం ఇదే మండలంలోని నర్సింగాపూర్ గ్రామం చెందిన ఓ యువకుడిని ప్రేమించి ప్రేమ వివాహం చేసుకుంది. కుటుంబ కలహాలతో రెండు నెలల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. నెల రోజుల క్రితం భర్తతో విడాకులు తీసుకొని ఇంటి వద్దనే ఉంటున్నట్లు పేర్కొన్నారు. దీంతో మనస్థాపానికి గురైన పూజిత ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడినట్లు తెలిపారు. తన కూతురు ఆత్మహత్యకు నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బండి వర్ధన్ అతని కుటుంబ సభ్యులు కారణమని మృతురాని తండ్రి తిరుపతి ఫిర్యాదు చేశారు, ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ తెలిపారు.

## వరద ఉధృతి పరిశీలన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



బారీ వర్షాల కారణంగా వరదలు ఉధృతంగా ప్రవహిస్తున్నడటం ఇంకా వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మండలంలోని బొంకుర్ గ్రామం వద్ద ఉన్న వాగు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహన్ని తహశీల్దార్ ఎండి మజీద్, ఎస్ ఐ కృష్ణసాగర్ రెడ్డి రెడ్డి, ఎంపీడీవో సామ రాంరెడ్డి లు పరిశీలించారు . ముందు జాగ్రత్తగా ప్రజలను అప్రమత్తం చేసి బ్రిడ్జి కి ఇరువైపులా ట్రాక్టర్లు అడ్డుపెట్టి బ్రిడ్జిపై నుండి రాకపోకలు నిలిపివేశారు. ఎంపివో సురేష్ రెడ్డి, ఆర్ ఐ జీవన్ పోలీస్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# కోరుట్లలో భారీ వర్షం

**పట్టణంలో 41.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు**

**ఉధృతంగా ప్రవహిస్తున్న పూలు వాగు**



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలో బుధవారం సాయంత్రం నుంచి గురు వారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. ఈ వర్షాకాలం కోరుట్ల లో వర్షాలు కురవకపోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు నిండు కుండగా మారాయి. రాత్రి నుంచి కోరుట్ల పట్టణంలో 41.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో కోరుట్ల పూల్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో పూల్ వాగు ప్రాంతానికి ప్రజలు ఎవరు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి



మున్సిపల్ కమిషనర్ రవీందర్ రాబోవు వారం రోజులు మన జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాల ప్రభావం దృష్ట్యా (యెల్లో అలెర్ట్ ప్రకటించడం) గురువారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఏకీన్పూర్, కాల్వగడ్డ, టీచర్స్ క్లబ్ కాలనీ తదితర వార్డులలోని శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి అందులో ఉన్న వారిని వెంటనే ఖాళీ చేయించారు. వారం రోజులు అటువంటి ఇళ్లలో ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని, రిపేరు చేసుకొన్న తరువాతనే మళ్ళీ ఆ ఇళ్లలోకి వెళ్లాలని సూచించారు. కమీషనర్ ప్రత్యక్షంగా శిథిలావస్థలో వున్నా ఇళ్లకు వెళ్లి వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరగా, కొందరు సురక్షిత ప్రాంతాలలో వెళ్ళగా, మరికొందరిని తాత్కాలిక షెల్టర్ లో ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు తీవ్ర వర్ష ప్రభావం ఉందన్న పరిస్థితుల దృష్ట్యా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టము జరగకుండా ముందు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితిలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9100039255 కి సంప్రదించాలని కోరారు.




## కోరుట్ల రాయికల్ కు రాకపోకలు బంద్

**కల్లూరు వాగు పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు**




**కోరుట రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో గల వాగు పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో కోరుట్ల రాయికల్ కు రాకపోకలు నిలిచిపోయాయి. కోరుట్ల ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో వరద ఉధృతి పెరిగింది. కోరుట్ల నుంచి రాయికల్ కు రాకపోకలు బంద్ కావడంతో మాదాపూర్ నుంచి రాయికల్ కు వెళ్తున్నారు. కల్లూరు గ్రామంలో స్థానిక వాగుపై నిర్మించిన లో లెవెల్ వంతెనతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని గ్రామ మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య తెలిపారు. ప్రతి సంవత్సరం వర్షాలు పడుతుండడంతో ఈ లో లెవెల్ వంతెనతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఈ వంతెనపై దృష్టి సాధించి త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

# కనుల పండుగగా వినాయక చవితి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంతో పాటు కోరుట్ల, మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల్లో వినాయక చవితి వేడుకలు కనుల పండవగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలుకుల యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లో గణనాథులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయా మండపాల వినాయకుల నిర్వాహకులు వినాయక మండపాలను అత్యంత అందంగా ముస్తాబు చేసి వినాయకులను నెలకొల్పారు. వినాయక చవితి పండగ రోజు ఆయా మండలాల్లో భారీ వర్షాలు కురవడంతో వానలను





సైతం లెక్కచేయకుండా జోరు వర్షంలో సైతం వినాయకులను ఆయా ట్రాక్టర్లలో మండపాలకు తరలించి పూజలు చేపట్టారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వినాయకుని ప్రతిష్టించగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ఆకారంలో వినాయకుని ఏర్పాటుచేసి మున్సిపల్ కమిషనర్ రవీందర్, పట్టణంలోని భీమునిదుబ్బలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఏర్పాటు చేసిన వినాయకుల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు . వినాయక చతుర్థిని పురస్కరించుకొని స్థానిక సంకల్ప విగ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. కోరుట్ల, మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల్లో ఆయా కుల యువజన పార్టీల ఆధ్వర్యంలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి వినాయకుడి ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులు, కుల యువజన సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వి.హెచ్. పి.ఎస్. 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణం కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద టౌన్ ప్రెసిడెంట్ ఎండి. ఫిరోజ్ బాబా ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, ఎంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్ లు మాట్లాడుతూ ఈ నెల పెన్షన్ తీసుకుంటే వికలాంగులకు 4016లు, చేయూత పెన్షన్ దారులకు 2016, లు వస్తున్నాయని, కానీ నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మాకు అధికారం ఇస్తే వచ్చే నెల నుంచి వికలాంగులకు 4016, లు ఉన్న పెన్షన్ 6000, చేయూత పెన్షన్ దారులకు 4000, ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చి నేటికీ 20 నెలలు గడుస్తున్న కానీ పెన్షన్ పెంచకుండా మోసం చేశారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి కూటమి ప్రభుత్వం వికలాంగులకు 6000, భరోసా పెన్షన్ దారులకు 4000, ఇస్తుందని, మంద కృష్ణ మాదిగ విజ్ఞప్తి మేరకు కండరాల క్షీణత ఉన్న వికలాంగులకు రూ.15వేలు ఇస్తుందని తెలిపారు. లోటు బడ్జెట్ లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ లో పెన్షన్ పెంచి ఇస్తుంటే మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో పెన్షన్ పెంచకుండా ఎమ్మెల్యేల జీతాలు మాత్రమే పెంచుకుంటూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులను మోసం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్ల సాయి ప్రసాద్, గుడికి రాజన్న, దయ్యాల హనుమంతు, మనోజ్ శ్రీనివాస రావు గంగు, లక్షి ్మ, హర్షద్, గట్ల ప్రీతం, షాహిద్, జమీల్, తదితరులు పాల్గొన్నారు.

# వానలు వరదల మధ్య.. జల్లుల్లోనే ప్రతిష్టించబడ్డ వినాయక విగ్రహాలు..

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** ఒక్కసారిగా తెలంగాణ రాష్ట్రంలో గత మూడు రోజులుగా ముంచెత్తిన వానలు బుధవారం వినాయక చతుర్థి కావడంతో వందలాదిగా కొనుగోలు చేసిన వినాయక విగ్రహాలు ఉదయం నుండి రాత్రి వరకు, జోరుగా కురుస్తున్న వానలు, కాల్వలై పారుతన్న వరదల మధ్య వాన జల్లుల్లోనే వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య వినాయక విగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరిగాయి. గ్రామాలలో గతంలో ఎన్నడు లేని విధంగా వినాయక మంటపాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు అయ్యాయి. ఈ యేడు సమృద్ధిగా వర్షాలు పడడం, గణనాథుని చతర్థి పూజలకు 26 రకాల పుష్పపత్రాలు పుష్కలంగా లభించడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలు హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి రాజకీయాలకు అతీతంగా గ్రామాలలోని యువత, వినాయక భజనమండలి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు అత్యంత ఉత్సాహంతో ఇండ్ల ముందు మామిడి తొరణాలు, పూల దండలతో గణనాథునికి స్వాగతం పలికారు. ఇండ్లలో, వ్యాపార సంస్థలలో గణనాథుడు పూజలు అందుకున్నాడు.

విగ్రహాల అమ్మకాల డిమాండ్ పసిగట్టిన వ్యాపారులు మండల కే ంద్రాలకు లారీలకు లారీలే విగ్రహాలను దించుకుని పెద్ద మొత్తంలో అమ్మకాలు జరిగాయి. ప్రజా ప్రతినిధులు మాత్రం ఓటర్ దేవుళ్లను ఓటు ఉన్న మనిషికి కోటి దండాలు పెడుతూ గణనాథుని కంటే ఎక్కువ ఘనంగా ఆదరిస్తున్నారు. ఈ నవరాత్రులలో వినాయక మంటపాల వద్ద డిజె సౌండ్ సిస్టంతో మైకులు వినాయకుని పాటలతో పాటు ఆ పాట.. ఈ పాట అనకుండా తీన్మార్ పాటలతో పంటపాల వద్ద మైకులు ప్రతిధ్వనులు చేస్తున్నాయి. హుజురాబాద్ డివిజన్‌లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎసిపి వి మాదవి ఆధ్వర్యంలో కఠినమైన నిబంధనలు ఇప్పటికే జారీ చేసారు. జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ



గౌడ్, రూరల్ సిఐ లక్ష్మినారయణ, హుజురాబాద్ సిఐ కర్ణాకర్, రూరల్ సిఐ పులి వెంకట్‌ల ఆధ్వర్యంలో ఆయా మండలాల పరిధిలో గట్టి భద్రత చర్యలు చేపట్టారు.

### సిఎం ఇంటిలో.. జమ్మికుంట పురోహితుని ప్రత్యేక పూజలు..

సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైద్రాబాద్‌లోని ఆయన ఇంటిలో ప్రత్యేకంగా జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ మండలేముల కపర్తి శర్మ ఆధ్వర్యంలో ప్రతియేట ఆయన ఇంటిలో వినాయకుని నవరాత్రుల విగ్రహ ప్రతిష్టను కపర్తి శర్మ చేతుల మీదుగా నిర్వహిస్తారు. అదేవిధంగా బుధవారం రేవంత్ రెడ్డి ఇంటిలో జరిగిన వినాయక పూజలో కపర్తి శర్మ వేద మంత్రోశ్చరణల మధ్య నిర్వహించిన పూజలో రేవంత్ రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులు, ఇతర పురోహితులు పాల్గొనడం విశేషం. కపర్తి శర్మ కాశి విశ్వనాథుని ఆలయంలో ప్రతి నెలలో ఒకరోజు స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తుంటారు. శివకేశవుల ఉపాసకులుగా ప్రసిద్ధిగాంచిన కపర్తి శర్మ ముఖ్యమంత్రి ఇంటిలో పూజలు నిర్వహించడం ఈ ప్రాంతానికి గర్వకారణం.

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తీసేస్తామంటూ ఊరుకునేది లేదు

**-రిజర్వేషన్లకు క్రిమిలేయర్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం**

**-భీమా కోరేగావ్ సేన అధ్యక్షుడు ఇరికి మహేష్**

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సామాజిక వెనుకబాటు తనం వల్ల వచ్చిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లని తీసేస్తామంటే ఊరుకునేది లేదని భీమా కోరేగావ్ సేన అధ్యక్షుడు ఇరికి మహేష్ హెచ్చరించారు. మైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠ్యాంశాలల్లో కాషాయి కరణను వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రిమీలేయర్ విధానాన్ని తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంటరానితనం అనుభవిస్తున్న ఎస్సీ, ఎస్టీలపై క్రిమిలేయర్ ప్రయోగం చేస్తే బిజెపికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇరికి రాజేశ్వరి, రేణికుంట శ్రీనివాస్, మడిపల్లి సాగర్, బాదే వెంకటేష్, కొత్వాల రాజయ్య, చాట్ల విగ్నేష్ పాల్గొన్నారు.




## ఓదెలలో కొలువుదీరిన గణనాథులు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంతో పాటు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య తో పాటు ధర్మకర్తలు ప్రత్యేక పూజలు చేశారు అలాగే వివిధ గ్రామాల దేవాలయాల్లో, బుధవారం వివిధ గ్రామాల ముఖ్య కూడలి వద్ద గణనాథుని మండపాలలో కొలువుదీరిన గణనాథులు ఆయా గ్రామాల ప్రజలు ఈ సందర్భంగా ఓదెలలో రజక యూత్ ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి గణపతి మండపంలో గణపతికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ గణపతికి ప్రత్యేక పూజలు చేశారు గణపతి మండపాల వద్ద భక్తులు తమ మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు అలాగే తమకు విఘ్నాలు రాకుండా చూడాలని ఆ గణనాథుని వేడుకున్నారు నిర్వాహకులు గణనాథ మండపాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా బుధవారం రోజున మట్టి వినాయక విగ్రహాల పంపిణీ" చేయడం జరిగింది గత కొన్ని సంవత్సరాల నుండి మట్టి విగ్రహాల ప్రాధాన్యత మరియు పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి సంవత్సరం ఇట్టి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, వంగల లక్ష్మీ నారాయణ ,అమిరిశెట్టి ప్రభు, కాసం సాయికిరణ్ , సామ సునీల్ ,కటకం మల్లేశం, మామిడాల చంద్రయ్య, చౌడారపు గోపికిషన్ పాల్గొన్నారు. అలాగే వార్డ్ కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్ గారు పాల్గొన్నారు.

## కమలాపూర్ పెద్ద చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

కమలాపూర్, ప్రభాత వార్త:

గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, సిఐ హరికృష్ణ, తహశీల్దార్ సురేష్, ఎస్ఐ మధు లతో కలిసి కమలాపూర్ పెద్ద చెరువు లో వినాయక నిమజ్జనం చేయు ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామపంచాయతి సిబ్బందిని ఆదేశించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండేలా చూడాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.



## ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలుపగలరు

**-మండల ఎంపీడీవో భీమేష్**

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ ఎన్నికల వార్డు వారిగా ఓటర్ల జాబితాలను మరియు పోలింగ్ కేంద్రాల జాబితాలను మండల పరిషత్ కార్యాలయం బీర్పూర్ నందు డ్రాఫ్ట్ అప్లికేషన్ చేయడం జరిగిందని ఎంపీడీవో భీమేష్ ఓటర్ల జాబితా పైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవచ్చని దరఖాస్తు ద్వారా వచ్చిన అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి ఈనెల 31వ తేదీన పరిశీలించి పరిష్కరిస్తారని గ్రామాలలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితాలు ఉన్నాయని గ్రామాల వారిగా గ్రామపంచాయతీలలో ఓటర్ల జాబితా పరిశీలించుకోవాలని ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీలలో వెంటనే తెలియజేయాలని అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ రెండవ తేదీన ప్రచురించడం జరుగుతుంది అన్నారు.

## అధిక వర్షాలతో జలమయం

**-స్తంభించిన రాకపోకలు**

**-జిల్లాలో పర్యటించిన సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ , కలెక్టర్ సత్య ప్రసాదు ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బిఎస్ లత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

అధిక వర్షం కురవడంతో వర్షపు నీరు రోడ్లు కల్వర్టులు వంతెన పైనుండి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోవడంతో పాటు తీవ్ర పంట నష్టం జరిగింది. రెండు రోజుల నుండి వర్షాలు అధిక మొత్తంలో కురవడంతో జగిత్యాల జిల్లాలో 32 కల్వర్టులు పైనుండి వర్షపు నీరు ప్రవహించగా అందులో ఆరు పూర్తిగా కూలిపోగా ఏడుపాకకంగా కూలిపోయినాయి. అలాగే రెండు రహదారులు పూర్తిగా దెబ్బ తిన్నాయి కథలాపూర్ మండలం భూషణ్రావుపేటలో రాళ్ళవాగుకు గండిపడగా నీరు తీవ్రంగా ప్రవహించింది అంతేకాకుండా ఇబ్రహీంపట్నం మండలం ఫకీర కొండాపూర్ యామాపూర మధ్యన రోడ్డు తెగిపోవడంతో జనజీవనానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. రాయికల్ ధర్మపురి మెట్పల్లి కోరుట్ల మున్సిపాలిటీలలో లోతట్టు కాలనీలలో ఇళ్లలోకి వర్షపు నీరు రావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడ్డారు అలాగే ఎనిమిదిచోట్ల రోడ్లు కొంతకాలు పడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బీర్పూర్ మండలం కమ్మనూర్ ప్రాంతంలో వర్షపునీరు అధికంగా పురోహించడంతో సుమారు 40 ఎకరాల పంట నీటిలో మునిగిపోయింది రాయికల్ మండలం ఒడ్డలింగాపూర్ గ్రామంలో కళ్యాణి అనే మహిళ పురిటి నొప్పులతో బాధతుండగా బ్రిడ్జిపై నీరు పారడంతో జెసిబి ద్వారా బ్రిడ్జి పై నుండి తరలించి అనంతరం 108 ద్వారా హాస్పిటల్ కు తరలించారు. వాల్గొండ ఆత్మకూరు ఇబ్రహీంపట్నం ఎర్రదండి వేంపల్లి వెంకట్రావుపేట పుష్కర గట్ల పై కి వర్షపు నీరు రావడంతో పాటు ధర్మపురి మండల్ కేంద్రంలోని సంతోషిమాత దేవాలయం వరకు వరదనీరు రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వెలగటూరు మండలం కోటిలింగాల పుష్కర ఘాట్లు మునిగిపోగా వెల్గటూర్ మండలం కుమ్మరి పల్లె గ్రామ సమీపంలో రోడ్డు తెలిపోవడంతో స్కూలులోకి వరద నీరు వచ్చింది ధర్మపురి మండలం అంకుసాయి పల్లె వంతెన మునిగిపోయి రాకపోకలు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి

## ప్రజల కష్టాలు తీర్చే నాయకుడు సంజయ్ కుమార్

**-అడగ్గానే గ్రామానికి బోరు మంజూరు**

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామంలో మంద గొల్ల కాలనీలో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తాళ్ల ధర్మారం నాయకులు మాజీ ఎంపిటిసి నారపక రమేష్, మాజీ సర్పంచ్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే స్పందించి బోరు మంజూరు చేపించినట్టు తెలిపారు. మంజూరు అయిన భోజనం మంద గొల్ల కాలనీలో బోరు వేయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దూస ఎల్లక్క రాజం, లక్ష్మణ్, రామస్వామి, నర్సింగ్, నరేష్, కనకవ్వ, ఎర్రన్న, సంపత్, తిరుపతి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పెట్టండి.. పర్యావరణాన్ని రక్షించండి

**-విద్యార్థుల చేతుల మీదుగా మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన అక్షర యాజమాన్యం**

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాల లో వినాయక చవితి పురస్కరించుకొని గ్రామస్తులకు పాఠశాల విద్యార్థుల చేతులమీదుగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు కరస్పాండెంట్ మారుతి. చదువుతోపాటు ప్రకృతి గొప్పతనం కూడా విద్యార్థులకు తెలియాలని విద్యార్థులు చేతుల మీదుగా మట్టి విగ్రహాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. రసాయనాల తో తయారుచేసిన విగ్రహాల వలన కలిగే నష్టాలను రసాయనాలతో నీటిలో జలాచారాలకు ప్రకృతికి జరిగే నష్టాన్ని విద్యార్థులకు వివరించి తెలిపారు. గ్రామంలో ప్రజలందరూ కూడా మట్టి విగ్రహాలను పూజించాలని మట్టితో తయారు చేసిన విగ్రహాన్ని పూజించటం వలన ప్రకృతిని కాపాడిన వారం అవుతామని, మట్టితో తయారుచేసిన విగ్రహం ద్వారా మనసుల్లో కళాభివృద్ధి చెందుతుందని, చిన్నపిల్లలకు మట్టితో విగ్రహాలు తయారు చేపించడం నేర్పాలని తద్వారా మంచి సృజనాత్మక శక్తి అలవాటు ఉందని అలాగే మన ప్రకృతి విలువలు కూడా తెలుస్తాయని తెలిపారు. చిన్నపిల్లల ఆరాధ్య దైవం వినాయకుడని బొజ్జ గణపయ్యను పూజించడానికి విద్యార్థులు చిన్నపిల్లలు ఎప్పుడు ముందుంటారని విద్యార్థులలో ఐక్యత సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సొంతంగా ప్లానింగ్ విధానం, మేనేజ్మెంట్ లక్షణాలు చిన్నప్పటినుండే ఇలాంటి పండుగల ద్వారా అలవాడతాయని తెలిపారు. మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అని విద్యార్థులచే నినాదాలు చేయించారు. మట్టి విగ్రహాలను పిల్లల చేతుల మీదుగా పంపిణీ చేసి, ప్రకృతి గొప్పదనం తెలియజేస్తున్న చదువుతోపాటు ప్రకృతి సంరక్షణ గూర్చి విద్యార్థులకు గ్రామస్తులకు తెలియజేస్తు అవగాహన కల్పించిన అక్షర ఉన్నత పాఠశాల స్కూల్ యాజమాన్యాన్ని కొల్వాయి గ్రామస్తులు అభినందించారు.

# గోదావరి పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మల్లాపూర్ ప్రభాతవార్త:**

మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలోని గోదావరి వద్ద మండల కాంగ్రెస్ నాయకులు మరియు ప్రభుత్వ జిల్లా యంత్రాంగం పర్యవేక్షి ంచి గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి మూడున్నర లక్షల క్యూసెక్కుల నీరు క్రిందికి వదలడంతో నీటిమట్టం భారీగా పెరిగింది కావున గొర్ల కాపరులు బర్ల కాపర్లు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లేవారు జాగ్రత్త వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పి కోరారు. ప్రతిక్షణం మండల రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బందిని పర్యవేక్షి ంచాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లల జలపతి రెడ్డి , నల్ల రాజన్న, ఎండి జమాల్, రోడ్డ రాజారెడ్డి, మాట్లాల, సోమయ్య, రామ లక్ష్మణ్, కోటగిరి ఆనంద్ గౌడ్,



రవీందర్, మంగల్ రాఘవులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఎమ్మెల్యే సంజయ్**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వంలో మంజూరైన నిధులతో కొంత పనులు జరిగిన మిగతా పనుల కోసం బిల్లులు ఇవ్వకుండా పనులు నిలిపివేసిన అసమర్థత పాలన కాంగ్రెస్ ప్రభుత్వమని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ విమర్శించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్, పకీరి కొండాపూర్ గ్రామాల మధ్య లో లెవెల్ వంతెనను ఐ లెవెల్లు వంతెన మార్చడానికి అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పిల్లర్ల వరకు పనులు జరిగి నిలిచి పోయాయని అన్నారు. నిధుల కోసం ప్రభుత్వంతో పోరాడుతానని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. అనంతరం ఎద్దండి గోదావరి తీర ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినయక నవరాత్రుల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని, చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని కోరారు. ఆలయ మండపాల్లో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు వేడుకున్న నిధులు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కురుస్తున్న వర్షాల దృశ్య చెరువులు గోదావరి తీర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నేమూరి సత్యనారాయణ, జాజాల జగన్ రావు, చిన్న రెడ్డి, శేఖర్ రుద్ర, దొంతుల తుకారాం, గుంటి దేవయ్య, దశరథ్ రెడ్డి, గోపిడి లక్ష్మతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



ఎర్దండి గోదావరి ప్రవాహాన్ని గురువారం మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, తహసీల్దార్ వరప్రసాద్, ఎస్సై అనిల్ వరద తీర ప్రాంతాలను పరిశీలించారు. భారీవర్షల దృష్ట ఎస్సారెస్పీ గేట్లు తెరిసినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బర్ల కాపలాదరులను గొర్ల కాపలాదారులను చేపలు పట్టే వారిని గోదావరి సైడ్ వెళ్ళవద్దు సూచించారు. గ్రామ మైకులో చాటింపు చేయుమని కార్యదర్శికి చూసించారు. ఎక్కువ వరద వస్తే ముంపుకు గురు అయ్యే కాలనీలో ఇండ్లను కాలివేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాని సురక్షతమైన మీ బంధువుల ఇండ్లలో ఉండాలని సూచించారు ఈ కార్యక్రమం లో ఆర్ ఐ రమేష్, కార్యదర్శి మనోజ్, కారోబార్ రతన్, సిబ్బంది గంగాధర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలో కొలువుదిరిగిన గణనాథులు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



వినాయక చవితి సందర్బంగా పట్టణంలో వినాయకులు కొలువుదీరారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి గణనాథులను ప్రతిష్ఠించారు. తొమ్మిది రోజుల పాటు ఘనంగా పూజలు అందు కోనున్న గణనాథుడు భాజాభజంత్రీలు, మంగళ హారతుల మధ్య వాడా వాడలు తేడా లేకుండా వినాయక విగ్రహాలను ప్రతిష్టాపించారు. కొలువు దీరిన గణనా థులకు పట్టణ వ్యాప్తంగా ప్రముఖులు పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణ కేంద్రంలో పర్యావరణాన్ని పరిరక్షించే ఉద్దేశ్యంతో ప్రముఖ వినాయక మండపాల్లో మట్టి వినాయకులను ప్రతిష్ఠించారు. ప్రత్యేక వినాయకులను తయారు చేసారు. చిన్నాపెద్దా తేడాలేకుండా ఆనందంలో మునిగిపోయారు. తొమ్మిది రోజుల పాటు వేడుకలను ఘనంగా నిర్వహించుకోనున్నారు.

# ఇసుక రీచ్ రద్దు చేయాలని ప్రభుత్వ విప్‌కు వినతి

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని ఆత్మకూర్ పెద్దవాగులో ఇసుక రీచ్ రద్దు చేయాలని వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు బుధవారం వేములవాడలో ఆత్మకూర్ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈసం దర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..మాగ్రామంలో ఇసుక రీచ్ ఏర్పాటు వల్ల భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయని,ప్రస్తుతం వాగులో ప్రవహం లేక,గ్రామ చెరువులో నీరు లేకపోవడంతో రైతుల పంటలకు నీరు సరిపోవడం లేదని,గ్రామస్తులు,రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ఇసుక రీచ్ రద్దు చేయాలని విప్ ను కోరారు. ఈకార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాగుల వెంకటేశం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బుధవారం రోజున కొత్త విజయభాస్కర్ గారు ఆదేశాల మేరకు ఆల్ ఇండి యా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేరకు రేండ్లచ్చయ్య గారు స్టేట్ సెక్రెటరీ రౌతు కొమురయ్య గారు కరీంనగర్ డిస్ట్రిక్ట్ జాయింట్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా అధ్యక్షులుగా రాగుల వెంకటేశం ఎన్నుకోవడం జరిగింది. అంగీకార పత్రం ఇవ్వడం జరిగింది జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘ తెలంగాణ జనరల్ సెక్రెటరీగా నర్మట గౌతమ్ గారిని ఎన్నుకోవడం జరిగింది అంగీకార పత్రం ఇవ్వడం జరిగింది ముఖ్యంగా ఆల్ ఇండియా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ రాజ్యాంగం పట్ల చట్టం పట్ల న్యాయం పట్ల అవగాహన కల్పించడం జరిగింది.

# మెట్‌పల్లి వార్త



## భారీ వర్షాల పట్ల విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**-ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**



భారీవర్షాలు,వరదల పట్ల విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని,ఈ నేపథ్యంలో విద్యుత్ లైన్లు,ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతినే ప్రమాదం ఉందని,వాటి రక్షణకు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని వినియోగారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందజేయడానికి అధికారులు,క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు.నిర్మల్, కామారెడ్డి పర్యటనలో భాగంగా మార్గమధ్యంలో మెటుపల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన వర్షాల అత్యవసర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రతీ ఉద్యోగి ఇలాంటి విపత్తుల సమయంలో రేయింబవళ్ళు కష్టపడి పనిచేయాలని,ప్రమాదాలు ముందే ఊహించి తక్షణం స్పందించాలని,విధి నిర్వహణలో అన్ని రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా హితవు పలికారు.ప్రతీ సెక్షన్ లో కాంట్రాక్టర్లను యంత్రాలు, కార్మికులతో సిద్ధంగా ఉంచాలని, స్తంభాలు,సామగ్రి నిలువ ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో మెటుపల్లి డీఈ మధుసూదన్, ఏడీఈ మనోహర్,ఏఈలు అమరేందర్,రవి, ప్రదీప్, శివకుమార్,శ్రీనివాస్,అజయ్, జేఏఓలు రాజశేఖర్,కరీం,రాజేష్, తిరుపతిరావు,తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలలో జాగ్రత్తగా మెలగాలి

**-టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి కరం**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**



భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో యువత అత్యు త్సాహం, నిరక్ష ్యం వహించి ప్రాణాలను పణంగా పెట్టి కుటుంబాలను విషాద భరితం చేయొ ద్దని, జాగ్రత్తగా మెలగాలని టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఆయన గురువారం హైదరాబాద్ నుండి మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ..మండలంలోని పెద్దాపూర్ గ్రామ కెనాల్ లో ట్రాక్టర్ బోల్తా పడి మాజీ జెడ్పిటిసి కాటిపెల్లి రాధ శ్రీనివాసరెడ్డి కుమారుడు శ్రీకర్ రెడ్డి గల్లంతు కావడం కలచివేసిందని అన్నారు. వినాయక చవితికి ముందు నుండే పోలీసులు ఆయా మండపాల నిర్వాహకులకు సంబంధిత పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇస్తూ రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ షాకులతో పొంచి ఉన్న ప్రమాదాల నుండి అప్రమత్తంగా ఉంటూ,తమను తాము కాపాడుకుంటూ కుటుంబాలు సైతం వీధిన పడకుండా జాగ్రత్త వహించాలని విన్నవించారని గుర్తుచేశారు.

## నీటి గుంటలో పడి ప్రమాదవశాత్తు మరణించిన బాలుడు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన ఎనిమిది సంవత్సరాల కుంట దినేష్ ఆడుకోవడానికి వెళ్లి గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ప్రమాదవశత్తు నీటి గుంటలో పడి మరణించడంతో సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు

## ఎగువ మానేరు ప్రాజెక్టున చిక్కుకున్న రైతులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:గంభీరావుపేట

నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని సురక్షి తంగా చేరుకున్నారు. 24 గంటలుగా ప్రాజెక్టు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారిని గురువారము సైనిక హెలికాప్టర్ల ద్వారా క్షేమంగా గమ్యానికి చేర్చారు. ప్రాజెక్టును ముందు చిక్కుకున్న వారిని ఇంటికి తరలించే వరకు విశేష సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లు దగ్గరుండి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం వారు గ్రేట్ ఆఫీసర్స్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లిన రైతులు జంగం స్వామి, పిట్ల స్వామి, పిట్ల మహేష్, పిట్ల నర్సింలు, ధ్యానబోయిన స్వామి, మరో ఇద్దరు బిసె ప్రదీప్, బిసె ఛాయా అక్కడే చిక్కుకుపోగా, కలెక్టర్, ఎస్పీ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. చిక్కుకున్న వారికి ఆహార సదుపాయం కల్పించారు. ఆర్మీ హెలికాప్టర్ల ద్వారాప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారిని హకీంపేటలోనే సైనిక



హెలికాప్టర్లు చేరుకొని క్షేమంగా గమ్యం చేర్చారు.ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారి పరిస్థితి పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎప్పటికప్పుడు ఆరా తీశారు. వారికి సహాయం అందించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం ఉదయమే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే దగ్గరుండి పర్యవేక్షి ంచారు. అనంతరం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేరుకొని క్షేమంగా చేరుకున్న




## ఎగువ మానేరు ఉగ్రరూపం



గంభీరావుపేట, ప్రభాతవార్త

:రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలంనర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ ఉగ్రరూపంతో ప్రవహిస్తుంది. సిద్దిపేట జిల్లా కూడెల్లి, మాచారెడ్డి మండలం పల్వంచ వాగులు ఉప్పొంగి ప్రవహించి తద్వారా భారీగా వస్తున్న వరదనీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుండడంతో మానేరు జలాశయం ఉప్పొంగి వరవళ్లు తొక్కుతుంది. వరదనీటి ప్రభావానికి ప్రాజెక్ట్ వరద నీటిలో బుధవారము ఐదుగురు రైతులు చిక్కుకున్నారు. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే ప్రాజెక్టు వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షి ంచారు. గంట గంటకు వరద ఉధృతి ఎక్కువ కావడంతో ప్రాజెక్టు నందు చిక్కుకున్న రైతులకు డ్రోన్ సహాయంతో ఆహారాన్ని పంపిణీ చేశారు

## రైతులకు దీర్ఘ కాలిక రుణాల పంపిణీ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని ఆయా గ్రామాల రైతులకు దీర్ఘ కాలిక రుణాలు అందించినట్లు ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి గురువారం తెలిపారు.ఆయా గ్రామాలలో ఉన్న 8 మంది రైతులకు 32 లక్షల రూపాయల రుణాన్ని అందించామని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతుల సంక్షేమం కోసం సహకార సంఘం పని చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఈవో రవీందర్,డైరెక్టర్ లు,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర సాయ మంత్రిని కలిసిన కురుమ సోదరులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని రహీం ఖాన్ పేట పరిధిలో గల ఎర్రాస్ పల్లె కురుమ సోదరులు గురువారం కేంద్ర సాయ మంత్రి బండి సంజయ్ ను కలిశారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయములో కలిసి మంత్రిని శాలువాతో సత్కరించారు.గ్రామ శివారులో ఉన్న కుల దైవం బీరప్ప దేవాలయానికి బోరు మోటారు మంజూరి చేయాలనీ కురుమ సోదరులు కోరగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సోదరులు చుక్క రమేష్, తొత్తల కనకయ్య,ఎల్లయ్య, బాలయ్య,చుక్క బీరయ్య,చుక్క ఎల్లయ్య, రవి ఉన్నారు.

## రాష్ట్రం వరదల్లో ఉంటే ముఖ్యమంత్రి కి మూసి సుందరీకరణ ముఖ్యమా

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రజలు వరదల్లో చిక్కుకొని అల్లాడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రికి మూసి సుందరీకరణ ముఖ్యమా అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు వరదల్లో చిక్కుకున్న రైతులను ఆయన గురువారము పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి పట్టణానికి ఆకాశమార్గం ద్వారా తప్ప రోడ్డు మార్గం ద్వారా వెళ్లలేని పరిస్థితి నేడు లేదన్నారు. అంతా ఉధృతిగా ప్రవహిస్తున్న పల్వంచ, కూడెల్లి, మరోవైపు మానేరు పొంగి ప్రవహించి పెద్ద విపత్తు జరిగిందన్నారు. మరో నాలుగు రోజులు వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది అన్నారు

## వరద బాధితుల రక్షణకై నాలుగు ఆర్మీ హెలికాప్టర్లు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

వరదల్లో చిక్కుకున్నారని తెలిసిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన రక్షణ శాఖ మంత్రితో మాట్లాడి వరద బాధితుల రక్షణకై నాలుగు ఆర్మీ హెలికాప్టర్లు పంపినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. గంభీరావుపేట మండలం నర్మాల వరద ఉధృతిని ఆయన పరిశీలించారు. వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్మాల వద్ద చిక్కుకున్న ఐదుగురి ప్రాణాలను రెండు ఆర్మీ చాపర్లు కాపాడినట్లు తెలిపారు. మరో రెండు హెలికాప్టర్లను సిరిసిల్ల జిల్లా కేంద్రానికి పంపినట్లు వెల్లడించారు. ముంపు బాధితులను ఆదుకునేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. నిరంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడుతూ పరిస్థితిని వాకబు చేసినట్లు తెలిపారు. వరదల్లో గల్లంతైన నాగం కుటుంబాన్ని పరామర్శించారు. వారికి రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. హెలికాప్టర్ ద్వారా సురక్షి తంగా వచ్చిన వారిని ఒక్కొక్కరిగా పరిమర్శించారు. వరదల్లో చిక్కుకున్న మొదలు నుండి 24 గంటలు ప్రాజెక్టు వద్దనే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచి తగు సూచనలు సలహాలు ఇస్తూ చర్యలు తీసుకున్న కలెక్టర్, ఎస్పీలను మంత్రి అభినందించారు. హెలికాప్టర్లు పంపి మా ప్రాణాలు కాపాడారని వరద బాధితులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి వెంట పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

నిందుతుడికి జీవిత ఖైదు, వేయి రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి నీరజ గురువారం తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.ముస్తాబాద్ మండలం కొండాపూరుకు చెందిన సిర్రం మహేష్ తండ్రి రాజారామ్ (46) అనే వ్యక్తి వేములవాడలో కిరాయికి ఉంటూ కూలి చేసుకుంటున్నాడని అతనికి దర్ర తిరుపతితో పరిచయం ఏర్పడి తన రూమ్ లో ఉంచుకోగా దర్ర తిరుపతి మద్యంకు బానిస అయ్యి, రూమ్ రెంట్ ఇవ్వకుండా మరియు సిర్రం మహేష్ ని వేధించగా,సిర్రం మహేష్ రెంట్ కట్టి,మద్యం త్రాగకుండా ఉంటేనే రూంలో ఉండు లేదు అంటే రూమ్ నుండి బయటకు వెళ్లగొడుతా అని అందరి ముందు హెచ్చరించాడు. దీనితో దర్ర తిరుపతి అందరి ముందు నా పరువు తీసిన మహేష్ ను ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో 142024 రోజున రూమ్ లో సిర్రం మహేష్ పడుకున్న సమయంలో దర్ర తిరుపతి పెద్ద సిమెంట్ రాయి తో మహేష్ తల పై బాది చంపాడని ఎస్పీ తెలిపారు.ఈకేసులో మహేష్ భార్య పద్మ ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ కు పంపించడం జరిగింది. తరువాత సిఐ వీరప్రసాద్ కేసు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందన్నారు.

## క్షేమంగా తరలించే వరకు విశేష సేవలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :

భారీ వర్షాలతో వరదల్లో రైతులు చిక్కుకున్నారనే సమాచారంతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితేలు దగ్గర ఉండి… అందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు జలాశయం వద్ద చిక్కుకున్న వారిని రక్షించేందుకు గంట గంటకు పర్యవేక్షిస్తూ వరదలను పరిశీలిస్తూ అక్కడే మకాం వేసి క్షేమంగా వచ్చే వరకు కృషి చేయడంతో జిల్లా అధికారులు ప్రశంసలు అందుకుంటున్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రాజెక్ట్ వద్దనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తు చర్యలు చేపట్టారు. వరదల్లో చిక్కున్న రైతులను కాపాడేందుకు తీవ్రంగా కృషి చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను గ్రేట్ ఆఫీసర్స్ అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొనియాడారు. నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లిన రైతులు జంగం స్వామి, పిట్ల మహేష్, పట్ల నర్సింహులు, ద్యానబోయిన స్వామి,, మరో ఇద్దరు బిసె ప్రదీప్‌బిసె చాయాలు అక్కడే చిక్కుకుపోగా కలెక్టర్, ఎస్పీలు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహార సదుపాయం కల్పించారు. హెలికాప్టర్ల ద్వారా ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారిని హకీంపేట హెలికాప్టర్లు క్షమంగా గమ్యం చేర్చారు.

– ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారి పరిస్థితిపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎప్పటికప్పుడు ఆరా తీశారు. వారికి సహాయం అందించాలని అధికార యంత్రాగాన్ని ఆదేశించారు. గురువారం ఉదయమే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ చేరుకుని క్షేమంగా చేరుకున్న వారిని పరార్శించారు.

. ఎదుగురు క్షేమంగా గమ్యం చేరుకోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఘటన విషయం తెలిసి దగ్గరుండి అందరిని క్షేమంగా తరలించడంలో విశేష కృషిచేసిన కలెక్టర్ సందీప్ కుమార్, ఎస్పీ మహేష్ బి గితేలు గ్రేట్ ఆఫీసర్లు అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కొనియాడారు. అలాగే జిల్లా అధికార యంత్రాగాన్ని కూడ ప్రత్యేకంగా అభినందించారు.

## కూతురు మరణం తట్టుకోలేక తండ్రి మృతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని రంగంపేట గ్రామములో గత మూడు రోజుల క్రితం 17 ఏండ్ల మైనర్ బాలిక బలవన్మరణం చెందిన సంఘటన మరువకముందే అవమాన భారం భరించలేక తండ్రి గురువారం ఉరేసుకుని మరణించిన సంఘటన యావత్ ప్రజలను కలిచి వేసింది.వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మైనర్ బాలిక ఆరోగ్యం సరిగా లేదని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించిన తన తండ్రి చివరకి బాలిక మృతి చెందింది. అయితే తల్లి దండ్రుల మధ్య విభేదాలు ఉండటంతో తండ్రి కావాలని బిడ్డను కొట్టి చంపాడని భావించిన బాలిక తాత తిరుపతిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసే దశలో అసలు విషయం బయట పడింది.గాలిపెల్లి గ్రామానికి చెందిన వినోద్,జాషు, రంగంపేట కు చెందిన సతీష్ అనే మృగాళ్ళ చేతిలో మైనర్ బాలిక మరణించిందని ఆమె రాసిన మరణ వాంఘ్మూలం తో బయట పడింది.ఒక్కగానొ క్క కూతురును మృగాళ్ళు చిదిమేసిన అవమాన భారం తట్టుకోలేక తండ్రి తిరుపతి తన సోదరి ఇంటికి వెళ్ళాడు. కామారెడ్డి జిల్లా భవానిపేట లో తన సోదరి ఇంటికి వెళ్లిన తిరుపతి గురువారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సంబందికులు తెలిపారు.కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసిన మృగాళ్లను ఉరి తీయాలని రంగంపేట గ్రామస్తులు కోరుతున్నారు.

## రెండు రోజుల వర్షానికి ప్రజల ఇబ్బందులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములో కురిసిన వర్షానికి రెండు రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షానికి ఇల్లంతకుంట బస్ స్టాండ్ నీటితో చెరువుల తలపించింది. గాలిపెల్లి గ్రామ ఎస్సి కాలనీ లోతట్టు ప్రాంతం కావడముతో పూర్తిగా జలమయం అయింది. సమాచారం తెలుసుకున్న స్థానిక అధికారులు స్పందించి బుధవారం రాత్రి భాధితులను సురక్షి త ప్రాంతాలకు తరలించారు.గాలిపెల్లి నర్సక్కపేట, జవారిపేట గ్రామాలను కలుపుకొని ప్రవహిస్తున్న బిక్క వాగు ప్రవాహ ఉధృతి పెరగడముతో అధికారులు రాకపోకలను బంద్ చేశారు.రెండు రోజులుగా కురిసిన వర్షానికి రేపాక గ్రామానికి చెందిన హుస్సేన్ పురాతన ఇల్లు కూలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.స్థానిక తహసీల్దార్ ఫారూక్,పోలీసులు, మండల పరిషత్ సిబ్బంది ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రజలకు ఎలాంటి నష్టం జరుగకుండా చర్యలు చేపట్టారు.



# భారీ వర్షాలు దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

-వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంతో పాటు అ్ననతారం వద్ద గల వాగును, ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని, రాయపట్నం బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుంది.కావున నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.నీటి ప్రవాహాని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు,కాలువలు,కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు.విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు రాకూడదని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని



సూచించారు.పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షి ంచాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని సూచించారుఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఇంకెప్పుడు బాగు చేసేది..భారీ వర్షాలకు మళ్ళీ కెనాల్‌కు గండి

-ప్రతి సంవత్సరం ఇదే అవస్థ

-పట్టించుకోనే వారెవరు..?

-తాత్కాలిక మరమ్మత్తులతో కాలం వెళ్ళదిత

బీర్పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో కురిసిన భారీ వర్షాలకు గ్రామాలన్నీ అతల కుతలం అయినాయి. రోళ్ళ వాగు ప్రాజెక్టు ఆనుకొని ఉన్న కెనాల్ భారీ గండి పడడంతో నరసింహులపల్లి గ్రామంలో కెనాల్ పరిసర ప్రాంతంలో ఉన్న ఇండ్లలోకి కి నీరు చొచ్చుకొని వచ్చాయి. వరద భారీగా ఉండటంతో కెనాల్ కింది పంట కోతకు గురి కావడం, కెనాల్ దగ్గర ఇండ్ల వాళ్ళ వస్తువులు వరదకు కొట్టుకపోయినట్లు తెలుపుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇదే అవస్థ అని వరద ఎక్కువగా రావటం కెనాలు కు గండి పడటం వరుసగా ఇది మూడవసారని పోయిన సంవత్సరం కూడా ఇదే జాగాలో గండిపడటంతో తాత్కాలిక మరణస్తులు చేశారని మళ్లీ వరదరావడంతో అంతకంటే పెద్ద ఎత్తున గండి ఏర్పడిందని తెలిపారు. కెనాల్ మరమ్మతులు చేయాలని అధికారులకు ఎంత మరో పెట్టుకున్న గత ఐదు సంవత్సరాలుగా ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇరిగేషన్ అధికారులకు కెనాల్ అవస్థ గురించి ప్రతిసారి తెలుపుతున్న టెండర్ పేర్లు చెప్పి ఆలస్యం చేస్తున్నారని, చిన్న ఖర్చుతో అయిపోయే పనిని పెద్ద నష్టం జరిగే వరకు బాగు చేయకుండా ఎదురుచూస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కెనాల్ కు గంజి పడిన పరిస్థితిని చూసి స్థానిక ప్రజలు ఇరిగేషన్ అధికారులకు



తెలియజేయడంతో ఇరిగేషన్ అధికారులు గండిపడిన జాగాలో మట్టితో పూడ్చివేసి తాత్కాలిక మరమ్మత్తులు చేశారు. తాత్కాలిక మరమ్మత్తులతో మళ్లీ ఇంకా ఎంతకాలం వెళ్లదిస్తారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. గండిపడిన జాగాలో పోసిన మట్టి మళ్లీ భారీ వర్షం కానీ వరద గాని వస్తే తొలగిపోయి కాలువకు గండి పడే అవకాశం ఉందని ఈ తాత్కాలిక మనమత్తులతో గండిని పూడ్చలేమని తెలుపుతున్నారు. ఎటువంటి భారీ నష్టం జరగకముందే కనీసం ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు, నాయకులు కళ్ళు తెరిచి ప్రతిసారి గండిపడుతున్న కెనాలు కు శాశ్వతంగా పటిష్టమైన మరమ్మత్తులు చేపించాలని వేడుకుంటున్నారు.కెనాల్ గండి గురించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారి వివరణ కోరగా వారు తెలుపుతూ మరమత్తుల కోసం టెండర్లు పిలుస్తున్నాం.. పనిచేయడానికి ఎవరూ ముందుకు రావట్లేదు అయినా మాకు వీలైనంతవరకు విషయం తెలియగానే మరమ్మత్తులు చేపిస్తు న్నామని ఇరిగేషన్ ఇంజనీర్ అనిల్ మరియు ఇరిగేషన్ ఆఫీసర్ మోహన్ తెలిపారు.

# పాత పెన్షన్ సాధన పోరాట సభను విజయవంతం చేద్దాం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని గురువారం టీజీఈజేఏసీ జగిత్యాల జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు ఆధ్వర్యంలో టీజీఈజేఏసీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది.సెప్టెంబర్ ఒకటవ తారీఖున పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉదయం 9.00 గంటలకు నల్ల బ్యాడ్జీలు, నల్ల డ్రెస్సులతో నిరసన కార్యక్ర మాలను నిర్వహించాలని, అనంతరం అదే రోజు మధ్యాహ్నం 03.00 గం. లకు హైదరాబాదులో ఆర్టిసి కలభవన్ వద్ద టీజీ ఈ జె ఏ సి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు ల ఆధ్వర్యంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన పోరాట సభ కు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉద్యో గులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔటసోర్సింగ్ ఉద్యో గులు పాల్గొనాలని తీర్మానించారు. అనంతరం పాత పెన్షన్ సాధన పోరాట సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జేఏసీ జిల్లా డిప్యూటీ కన్వీనర్ ఆనంద రావు, కో చైర్మన్ లు తుంగూరి సురేష్, రాంచంద్రం, రామ్ రెడ్డి, గంగరాజాం, హరి అశోక్ కుమార్, నర్సింగ రావు, అరుణ, కో కన్వీనర్ లు హరి కిరణ్, హన్మంత రెడ్డి, నాయకులు సాహెద్ బాబు, రవి చంద్ర, రవీందర్, రాములు,శ్రీనివాస్, నారాయణ, శ్రీనివాస్, రాజేందర్, జనార్దన్, శంకరయ్య, రాఘవేందర్, కృష్ణ చైతన్య, శ్రీనివాస్, సురేష్ కుమార్, భవాని, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గశరన్నవరాత్రోత్సవలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే నవమి దుర్గశరన్న వరాత్రోత్స వలలో భాగంగా గురువారం వేదబ్రాహ్మణుల సమక్షంలో శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ రూపకల్పనకు అంకురార్పణ చేశారు కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో వచ్చేనెల 22 నుండి 2102025 వరకు దుర్గశరన్నవారాత్రోత్స వలు అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా జరగనున్నాయని అమ్మవారు ప్రతి రోజుకొక రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గోవిందుల రాధాకృష్ణ, వేద పండితులు, మాతలు కనకదుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు, కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## జగిత్యాల వార్త

# అధికారులు వెంటనే శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలి

-మాజీ జెడ్పి చైర్మన్ దావాసంత సురేష్

బీర్ పూర్ ప్రభాత వార్త.





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని మెయిన్ కెనాల్ యూటీకి రంధ్రం పడి పొలాలు మరియు ఇండ్లలోకి నీళ్ళు వస్తున్నాయని విషయన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావసంత సురేష్ గండిపడిన స్థలాన్ని సందర్శించి పరిశీలించరు. సమస్య పైన అధికారులతో మాట్లాడి వివరాలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..... చిన్నగా ఉన్న బీర్పూర్ రోల్ల వాగు చెరువును బిఆర్ఎస్ హయాంలో పెద్దగా చేసి అన్ని పనులు పూర్తి చేస్తే ఇప్పుడున్న ప్రభుత్వం ఒక షట్టర్ బిగించలేక నీళ్లని వృధాగా పోనిస్తున్నారని అన్నారు... సాగు నీటికి తగు నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని గత పాలకులకు రాని ఆలోచన బి ఆర్ ఎస్ ప్రభుత్వం కి వచ్చిందని అన్నారు .. మెయిన్ కెనాల్ యు టీ కి రంధ్రం పడి ఇండ్ల లోకి మరియు పొలాల్లోకి వరదలు వచ్చి రైతుల పొలాల హద్దులు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయని వెంటనే గీగి మరమ్మతులు ప్రారంభించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, మెరుగు రాజేశం, గడ్డ మీది రామచంద్రం, సతీష్ శ్రీనివాస్ లక్ష్మీ ్మ నారాయణ రాజేశం రామ చంద్ర తిరుపతి మహేందర్ జితేందర్ తిరుపతి సుదర్శన్ రాజేందర్ రైతులు తదితరులు ఉన్నారు.

# పారదర్శక ఎన్నికల దిశగా అడుగులు

-కొడిమ్యాల మండలంలో ఓటర్ జాబితా ప్రదర్శన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు అత్యంత ముఖ్యమైనది. ఈ హక్కును కచ్చితంగా వినియోగించుకునేలా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ పలు చర్యలు చేపడుతోంది. వాటిలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా పరిధిలోని కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయము, మండలంలోని అన్ని గ్రామపంచాయితీలలో ఓటర్ ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా మండల అభివృద్ధి అధికారిని స్వరూప గురువారం రోజున ప్రదర్శించారు. జాబితాలో ఎవరైనా పేర్లు లేకపోవడం, తప్పుగా ఉండడం లేదా పోలింగ్ కేంద్రాల విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే ఈ నెల 30వ తేదీ లోపు మండల పరిషత్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. 30వ తేదీన ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సమావేశానికి పార్టీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 80 శాతం విద్యార్థుల హాజరు తప్పనిసరి : కలెక్టర్ పమేలా సత్పతి

-ముఖ గుర్తింపు హాజరును సెలవులతో అనుసంధానించాలి.
-విద్యాశాఖ సమీక్షలో కలెక్టర్ పమేలా సత్పతి.





కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ప్రభుత్వ, రెసిడెన్షియల్‌పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో విద్యార్థుల హాజరు శాతం 80 శాతం దాటాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్, కేజీబీవీ ప్రిన్సిపాలతో గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యాశాఖపై సమీక్షించారు. ఈ సందర్భంగా అన్ని మండలాల వారిగా విద్యార్థులు, ఉపాధ్యాయుల ముఖగుర్తింపు హాజరును సమీక్షించారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరు 80శాతం దాటాలని, ఆదిశగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షంవంటి కారణాలవల్ల కాస్త ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పాఠశాలకు అనుమతించాలని సూచించారు. ఏ పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు ఎక్కువగా ఉంటే అక్కడ విద్యార్థుల హాజరు కూడా ఎక్కువ శాతం ఉంటుందన్నారు. అందుకే ఉపాధ్యాయులకు ముఖగుర్తింపు హాజరు తప్పనిసరి అనిఅన్నారు. వారి సెలవులను ఎఫ్‌ఆర్‌ఎస్‌ఆప్ తో లింక్ చేయాలని విద్యాధికారులను ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరును రివ్యూచేయాలని తెలిపారు. మండల విద్యాధికారులు ప్రాథమిక పాఠశాలలను తరచుగా తనిఖీ చేయాలని, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలలను విధిగా సందర్శించాలని ఆదేశించారు. 70 శాతానికి తక్కువ కాకుండా క్షేత్రస్థాయి సందర్శనలు ఉండాలని ఆదేశించారు. ప్రాథమిక స్థాయిలో పిల్లలకు గణిత సామర్థ్యాల స్థాయిని పెంచాలని అన్నారు. మోడల్స్ స్కూల్లో ప్రగతిని పర్యవేక్షించేందుకు నోడల్ ఆఫీసర్ ను నియమించాలని డిఈఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్‌రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, జిసిడిఓ కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## కవ్వంపల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మాజీమంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్ రావు(కరీంనగర్), దరిపెల్లి రాజేశ్వరరావు (జుక్కల్), తెలంగాణ రాష్ట్ర సహకార నూనె గింజలు, పెంపకం దారుల సమాఖ్య చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. తొమ్మిది రోజుల కిందట ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించగా గురువారం కరీంనగర్ లోని వాల్మీకినగర్ లోగల కవ్వంపల్లి నివాసానికి ఇచ్చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కరీంనగర్ మాజీమేయర్ సర్దార్ రవీందర్ సింగ్, దిండిగాల మహేశ్, కర్ర సూర్య శేఖర్, మిడిదొడ్డి



నవీన్ కుమార్, భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఆపార్టీ నాయకులు దండు కొమరయ్య, ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, మ్యాడ వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, ఇనుగాల అనిల్, కరివేద మహిపాల్ రెడ్డి, రామగుండం ఎన్టీపీసీ రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆరెపల్లి రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రమేష్, ఎస్ ఎల్ గౌడ్, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, పులి కృష్ణ, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, కొండల్ రావు, తిరుమల్ రెడ్డి తదితరులు కూడా కవ్వంపల్లిని పరామర్శించారు.

## అల్ఫోర్స్ లో గణపతి హోమం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



గణపతి హోమాన్ని చేసిన వారికి సకల శుభాలు జరుగుతాయని ముఖ్యంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. నరేందర్ రెడ్డి సతీమణితో కలిసి గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర కళాశాలలో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నాలకు అధిపతి అయినటువంటి ఆ గణనాధుని సేవలో తరించిన వారికి ఎటువంటి సందేహం లేకుండా విజయాలు సాధిస్తారని తెలిపారు. గణనాధుని కొలిచిన వారికి అన్ని విధాలుగా శ్రేయస్కరమని, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని సమాజాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. నిత్యం సమాజ శ్రేయస్సే లక్ష్యంగా జపించాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలను భాగంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలను వేద బ్రాహ్మణుల మధ్య అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## ఓటర్ల జాబితా విడుదల : ఎంపీడీవో కృష్ణ ప్రసాద్

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండల మండల కేంద్రంతో పాటు 27 గ్రామాలలో ఓటర్ జాబితాను గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై అందుబాటులో ఉన్నట్లు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఓటర్ల జాబితా తో పాటు వార్డులలో అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి అన్నారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీలు ఉండగా 247 వార్డులు 37867 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 18650, మహిళలు19217 ఓటర్లుగా ఉన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో డ్రాఫ్ట్ జాబితాను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## మంత్రి పొన్న ప్రభాకర్ చొరవతో 3 లక్షల ఎల్‌ఓసి

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి పొన్నం ప్రభాకర్ సిఫార్సు మేరకు 3 లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భాదిత కుటుంబానికి గురువారం రోజున అందజేశారు. చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పొగాకుల రమేష్ అనే వ్యక్తి కూతురు కడుపునొప్పితో బాధపడుతూ ప్రైవేటు హాస్పిటల్లో చూపిస్తూ దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చుచేసినా జబ్బు నయం కాలేదు. పూర్తి వైద్య చికిత్స కోసం ఇంకనూ 4లక్షల వరకు ఖర్చు అవుతాయని, ఆర్థిక స్తోమతలేక ఖర్చు భరించ లేని బాదిత కుటుంబం స్థానిక కాంగ్రెస్ పార్టీ కలువగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సమాచారం ఇవ్వగానే వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి మూడు లక్షల ఎల్ఓసి లెటర్ ను ఇప్పించారు. అంతేగాక పన్యాల అమృతవ్వకు రు. 25,000, వేల్పుల శ్రీనివాస్ కు 36,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు పొగాకుల రమేష్ బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన వారిలో కాంగ్రెస్ మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు గీకురు రవీందర్, చిటుమల్ల రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ కనకయ్య, మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బుర్ర శ్రీనివాస్, బెజ్జంకి అంజయ్య, కవ్వంపల్లి సంజీవ్ కుమార్, గడ్డం చందు తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మృతి చెందాడు. గురువారం కరీంనగర్ వాల్మీకి నగర్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లి ని మానకొండూర్ మండల కొండపలకల గ్రామ కాంగ్రెస్ నేతలు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కడారి ప్రభాకర్ ,మాజీ ఉప సర్పంచ్ తోట రాజమోళి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బండి సంపత్, బొల్లం శ్రీనివాస్, గట్టు తిరుపతి పరామర్శించి, రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




## వరద పరిస్థితిని సమీక్షించిన అడిషనల్ కలెక్టర్

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కరీంనగర్ లోయర్ మానేరు జలాశయాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే గురువారం సందర్శించారు. డ్యాములోకి వస్తున్న వరద ప్రవాహం వివరాలు ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇన్ ఫ్లో 55 వేల క్యూసెక్కులు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తూ దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని కుంటలు, చెరువుల పరిస్థితిని సమీక్షించాలని, ప్రమాద అవకాశాలను గుర్తించి అప్రమత్తం కావాలన్నారు. అనంతరం మానకొండూరు చెరువును పరిశీలించారు.

### ఎల్‌ఎండి వివరాలు:

దిగువ మానేరు జలాశయంలోకి 55 వేల 829 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. డ్యామ్ కెపాసిటీ 24.034 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15.652 టీఎంసీల నిల్వ ఉంది. 920 అడుగులకు గాను నీటిమట్టం 909.10కి చేరింది. వివిధ అవసరాల కోసం 269 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో నవరాత్రి ఉత్సవాలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు గొప్ప అనుభూతినిస్తాయని, భక్తిపారవశ్యాన్ని పెంపొందిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసినటువంటి గణపతి మండపాలలో మట్టి గణపతులను ప్రతిష్ఠించి మొదటి రోజు పూజలో ఆయన పాల్గొన్నారు. వినాయకుని పూజ చేయడం వలన సకల శుభాలతో పాటు అడ్డంకులు తొలగిపోతాయని, విజయాలను అందజేస్తుందని తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశం లోనే కాకుండా ఇతర దేశాల్లో సైతం చాలా ఉత్సాహంగా కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ జరుపుకోవడం గొప్ప విషయమని తెలిపారు. తల్లిదండ్రుల ప్రేమకు ప్రతీక అయినటువంటి గణపతి స్తోత్రాలను పఠించిన వారికి నిత్యం శుభ ఫలాలు కలుగుతాయని పలు పురాణాల ద్వారా ఈ విషయాలు స్పష్టంగా తెలుస్తుందని గుర్తు చేశారు.

## బొమ్మలకుంట చెరువును పరిశీలించిన అదనపు కలెక్టర్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నిన్న తెగిన బొమ్మల కుంట చెరువును జిల్లా అదన కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేందర్, తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తో కలిసి పరిశీలించారు. ప్రతి వర్ష కాలంలో చెరువు కట్ట తెగి ఇబ్బంది అవుతుందని, శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు, రైతులు కలెక్టర్ కి తమ ఆవేదన వెళ్ళబోసుకున్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. అలాగే మత్తడి పోస్తున్న నల్లచెరువును పరిశీలించారు.

# ఐఎన్‌టియుసి నాయకుడు జనక్ ప్రసాద్ పద్దతులు మార్చుకోవాలి

### కార్మికులకు లాభాల వాటా నుండి.. 40 శాతం బోనస్‌గా ప్రకటించాలి.. సికాస కార్యదర్శి అశోక్

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** సింగరేణిలో 60వేల మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికుల అతి తక్కువ వేతనానికి ఎక్కువ గంటలు పనిచేస్తూ శ్రమదోపిడికి గురవుతాన్నారని, పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తూ సమాన వేతనం పొందలేక పోతున్నారని, దీని మూలంగానే సింగరేణికి అధిక శాతంలో లాభాలు వచ్చిపడుతున్నాయని, వచ్చిన లాభాల నుండి పర్మినెంట్ కార్మికులకు తక్షణమే 40 శాతం లాభాలను బోనస్‌గా ప్రకటించి కార్మికులకు అందజేయాలని ఐఎన్‌టియుసి ప్రాతినిథ్యం ముసుగులో ఆవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, కొట్లాది రూపాయలు ఆర్జిస్తున్న జనక్ ప్రసాద్ పద్దతులు మార్చుకోవాలని లేనిపక్షంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు తగిన గుణపాఠం చెబుతారని సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) కార్యిదర్శి అశోక్ గురువారం పత్రిక విలేకరులకు పంపిన లేఖలో హెచ్చరించారు. ఐఎన్‌టియుసి, ఏఐటి యుసి, టిబిజికెఎస్ అండదండలతో పర్మినెంట్ కార్మికులను శ్రమదోపిడి చేస్తూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలతో చలగాటం ఆడుతుందని కాంట్రాక్ట్ కార్మికులు సమాన పనికి, సమాన వేతనం సాదింపు దిశగా పోరాటాలు చేపడుతూ సింగరేణికి వచ్చిన లాభాలలో 30వేల రూపాయలకు తక్కువ కాకుండా లాభాల వాటాను డిమాండ్ చేస్తున్నారని సికాస నేత లేఖలో పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు విధి నిర్వహణలో ప్రమాదానికి గురైతే కంపెనీ చికిత్స తో పాటు చికిత్స కొనసాగిన కాలం పూర్తి వేతనం చెల్లించాలని, ప్రధాన హక్కులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సికాస కార్యదర్శి అశోక్ తన లేఖలో డిమాండ్ చేసారు. సింగరేణి కార్మికులు గత పోరాటాల స్ఫూర్తితో కాంట్రాక్ట్ కార్మికులు పోరాటాలకు సిద్దపడాలని, ఈ పోరాటాలకు విప్లవ సంఘాలు ఐక్య కూటమిగా ఏర్పడి హక్కులు సాధించే వరకు క్రీయశీల పోరాటాలు చేపట్టలని సికాస తమ లేఖలో పిలుపునిచ్చింది. సింగరేణి యాజమాన్య ప్రతి సంవత్సరం ఒకశాతం, అరకొర 2శాతాన్ని ఇస్తూ యాజ మాన్యం ప్రభుత్వాలు తమ ఘనతగా ప్రకటించు కోవడాన్ని సికాస తీవ్రంగా దుయ్యబట్టింది. ఇదే గొప్ప విజయంగా చెప్పుకుంటున్న ఐఎన్‌టియుసి, ఏఐటియుసి, టిబిజికెఎస్‌కు చెందిన బ్రోకర్ లీడర్లు ఇప్పటికైన తమ దళారి విధానాన్ని మానుకోవాలని, కాంట్రాక్ట్ కార్మికులకు 30వేలకు తగ్గకుండా, పర్మినెంట్ కార్మికులకు 40శాతం లాభాల వాటాను ఇప్పించాలని సికాస కార్యిదర్శి తమ లేఖలో డిమాండ్ చేసారు. అందుకు గుర్తింపు ప్రాతినిథ్య సంఘాలు బాధ్యతగా వ్యవహరించాలని అశోక్ తన లేఖలో సూచించారు. కార్మిక సంఘానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ఐఎన్‌టియుసి సర్కారు సంఘం కనీస వేతన బోర్డు చైర్మన్ మంత్రుల సేవలో నిత్యం మునిగి తేలుతు తన ప్రాభల్యాన్ని చూపెట్టుకుంటూ ఆవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, పద్దతులు మానుకోవాలని సికాస నేత తన లేఖలో హెచ్చరించారు. ఇప్పటికైన కార్మిక సంఘాలు ఊకదంపుడూ ఉపన్యాసాలు మాని, అన్ని వర్గాల కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వాన్ని సంగిరేణి యాజమాన్యాన్ని ఒప్పించి, కార్మికుల హక్కులు వారి డిమాండ్లను అమలు చేపించాలని సికాస తన లేఖలో డిమాండ్ చేసింది. గుర్తింపు ప్రాతినిథ్య సంఘాలు కార్మిక వ్యతిరేక చర్యలను మానుకోవాలని, లేనిట్లయితే కార్మికులే ఆ సంఘాల నాయకులకు తగిన గుణపాఠం చెబుతామని సికాస కార్యదర్శి అశోక్ తన లేఖలో హెచ్చరించారు.




## దేశాయిపల్లి లో బంగారు ఆభరణం చోరి

*వీణవంక, ప్రభాత వార్త:*

గుర్తుతెలియని వ్యక్తులు బంగారం అపహరించుకుపోయిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున అదే గ్రామానికి చెందిన వృద్ధురాలైన పాకాల కనుకమ్మ మెడలో సుమారు రెండు తులాల బంగారు పుస్తేల తాడును గుర్తు తెలియని వ్యక్తులు ఆమె నిద్రిస్తున్న ఇంట్లో అపహరించుకపోయారని, బాధితురాలి కుమారుడు భూపతి రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి గురువారం తెలిపారు.

## నేడు గేట్లు ఎత్తనున్న దిగువ మానేరు

-- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**వీణవంక, ప్రభాత వార్త:** ఎగువ మానేరు ప్రాంతాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మిడ్ మానేరు నుండి వరద దిగువ మానేరు నీటి మట్టం పెరుగుతున్నందున నేడు కరీంనగర్ దిగువ మానేరు గేట్లు ఎత్తనున్నట్లు కరీంనగర్ రెండవ సర్కిల్ నీటి పారుదల ఎస్ఈ పి. రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వీణవంక మండలంలోని మానేరు పరివాహక గ్రామాలైన చల్లూరు, మల్లారెడ్డి పల్లి, కోర్కల్, కొండపాక, పోతిరెడ్డిపల్లి, మామిడాల పల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అదే విధంగా పశువుల కాపర్లు, గొర్ల కాపర్లు, చేపలు పట్టే వారు, రైతులు, సామాన్య ప్రజలు మానేరు దాటే ప్రయత్నం చేయకూడదని విజ్ఞప్తి చేశారు.

## మనస్థాపంతో యువకుని ఆత్మహత్య

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన వేల్పుగొండ పవన్ (29) అనే యువకుడు పెళ్లి కావడం లేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పవన్ కు పెళ్లి కావడం లేదని బాధపడేవాడని, మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. కాగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హుజురాబాద్ డివిజన్‌లో దంచికొట్టిన వానలు..

### జలమయమైన లోతట్టు ప్రాంతాలు..

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** హుజురాబాద్ డివిజన్‌లో గత మూడు రోజులుగా దంచికొడుతున్న వానలకు డివిజన్ పరిదిలోని హుజురా బాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాలలో లోతట్టు ప్రాంతాలు జలమయమైపోయాయి. శంకరపట్నం మండలంలోని అర్కండ్ల వాగు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వీణవంక మండల కేంద్రానికి వెళ్లడానికి ఆ ప్రాంతాల ప్రజలకు కష్టసాధ్యమైంది. ఆర్కండ్ల వాగు పొంగిపొర్లడంతో ఆ వైపుగా వాహనాలు నడవకుండా శంకరపట్నం ఎస్సై కట్ట శేఖర్ రెడ్డి సిబ్బందితో వాగు వద్దనే మకాం వేసారు. హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానం, రహదారులు చెరువులను, కుంటలను తలపించాయి. ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి వాగు బ్రిడ్జిపై నుండి నీరు ప్రవహించడంతో ఎక్కడిక్కడ రాకపోకలు నిలిచి పోయాయి. పంట చేన్లు మునిగిపోయాయి. కమలాపూర్ మండల కేంద్రంలో గురువారం ఉదయం దంచికొట్టిన వానకు లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గత నెల రోజులుగా మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, ఇంజనీరింగ్ సిబ్బంది జమ్మికుంట పట్టణంలో ప్రతియేట నీట మునుగుతున్న లోతట్టు



ప్రాంతాలను గుర్తించి, హౌసింగ్‌బోర్డు, అంబ్కేదర్ కాలనీ, హరితనగర్,

కృష్ణకాలనీలలో ముందస్తుగా లోతట్టు ప్రాంతాలు ముంపు గురికాకుండా చేపట్టిన చర్యలు కొంత ఫలితాన్ని ఇచ్చాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఎప్పటికప్పుడు జెసిబి సహాయంతో ఎక్కడిక్కడ కాల్వల నుండి నీరు బయటకు వెళ్లడానికి చేపట్టిన చర్యలతో హౌసింగ్ బోర్డు గురువారం సాయంత్రం వరకు ముంపు గురికాకుండా బతికి బట్టకట్టింది. హరితనగర్, కృష్ణకాలనీలో రోడ్లు జలమయమైపోయి, ఇండ్లలోకి నీరు వచ్చాయి. సైదాపూర్ మండలం లో కొన్ని గ్రామాలలో లోతట్టు ప్రాంతాలు జలమయైపోయాయి. ఎక్కడ చూసిన ప్రజలు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో నివసించే వారు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పత్తి చేన్లు నష్టం జరిగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధేశాల మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు ఆధేశాలు జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై ఎక్కడిక్కడ చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

### భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి.. ఒడితల ప్రణవ్

హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎక్కడ వరదల వల్ల ముంపు వాటిల్లకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని, కాలనీలో వరద పరిస్థితిని అంచనా వేయాలని వినాయక మంటపాల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గత రెండు రోజులుగా అధికార యంత్రాంగంతో ఎప్పటికప్పుడు ఫోన్‌లో సూచనలు చేస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ముఖ్యంగా జమ్మికుంట ప్రాంతంలోని హౌసింగ్ బోర్డు, అంబేద్కర్ కాలనీలలో లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించాలని అధికారులను అప్రమత్తం చేసారు.

ఎక్కడైన వరద నీరు నిల్వ ఉండకుండా వెంట వెంటనే బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్లకు ఆయన ఫోన్‌లో సూచించారు. వినాయక మంటపాల వద్ద కరెంట్ స్థంబాలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాకుండా ప్రజలు ఇండ్లనుండి అవసరమైతే తప్ప బయటకు రాకుడదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణం లోని ఎరువుల దుకా ణాలను గురువారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా ప్రాథమిక సహకార సంఘం జమ్మికుంట వారు నిర్వహిస్తున్న ఎరువుల



దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఎరువుల అమ్మకాల రికార్డులను పరిశీలించి యూరియా అమ్మకాల గురించి క్షుణ్ణంగా పరిశీలించారు. భాగ్యలక్ష్మి ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ లో ఎరువుల నిలువల గురించి తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ పాస్ మెషిన్ లోని నిల్వలకు ఎరువుల నిల్వలు సరిపోతున్నాయా లేదా అనే విషయాలు పరిశీలించారు. రైతులకు ఆధార్ కార్డు పై మాత్రమే అమ్మకాలు జరుపుతున్నారా లేదా అని పరిశీలించారు. యూరియా అమ్మకాల గురించి క్షుణ్ణంగా రికార్డులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరుణ ప్రసాద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం శ్రీకాంత్ రెడ్డి, నారాయణ, అశోక్, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ మండలంలో వరద బీభత్సం

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలో గురువారం తెల్లవారుజాము నుండి కురుస్తున్న వర్షానికి మండలంలోని పలు ఇళ్లకు వరద నీరు చేరి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లలోకి వచ్చిన వరద నీటిని బిందెలతో, చెంబులతో బయటకు పంపిస్తున్నారు. ప్రతి ఏటా వర్షాలు కురిస్తే ఇటువంటి పరిస్థితి ఉంటుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో రోడ్డు పక్కన గల కాలువలో సిమెంట్ కాంక్రీట్ పోసి ఉంచడం వలన కాలువలోకి వెళ్లాల్సిన నీరు ఇళ్లలోకి చేరుతుందని బాధితులు చెబుతున్నారు. కాలువలో ఉన్న కాంక్రీట్ ను పగలగొట్టి నీటిని బయటికి పంపాలని అధికారులను కోరుతున్నారు. నాలాలు సకాలంలో శుభ్రం చేయకపోవడంతో చెత్త, మట్టి పేరుకుపోయి వర్షపు నీళ్ళు బయటికి వెళ్ళక బురద నీళ్ళు ఇండ్లలోకి చేరింది. దీనితో ప్రజలు త్రాగు నీటి వినియోగం, గృహోపకరణాల నీటి ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తక్షణమే, డ్రైనేజీలు, నాలాలు శుభ్రం చేయాలని అధికారులను కోరారు. కమలాపూర్ మండల పరిధిలో మర్రిపెల్లిగూడెం గ్రామంలో అత్యధికంగా 49.0 మి.మి వర్షపాతం నమోదైంది. ప్రజలు తమ సమస్యలను పరిష్క రించాలని వేడుకుంటున్నారు. కమలాపూర్ మండలంలో వరద సమస్యలను పరిష్క రించడానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# మామ,అలుళ్లు ఒకరు స్వాతి ముత్యం..మరొకరు ఆణిముత్యం

- తెలంగాణ రాష్ట్రానికి ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణవాయువు
- కూలిన ప్రాజెక్టుకు, నిలబడిన ప్రాజెక్టుకు చాలా తేడా ఉంది
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**గోదావరిఖని,ప్రభాతవార్త:**





గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణవాయువు లాంటిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సిఎం రేవంత్‌రెడ్డి గురువారం పరిశీలించారు.రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లాలోని గోలివాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్‌కు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం అంతర్గాంలోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పరిశీలించారు.ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. 20 టిఎంసి సామర్థ్యానికి 145.91 మీటర్ల స్థాయిలో ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 14.6722 టిఎంసిల నీరుందని సిఎంకు తెలిపారు. ఎగువ నుంచి 5,77,398 క్యూసెక్‌ల నీరు ఇన్‌ఫ్లో అవుతుండగా, 38 గేట్లు ఎత్తి దిగువకు 5,77,096 నీటిని ఔట్ ఫ్లో చేస్తున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని, కూలిపోయిన ప్రాజెక్టు,నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు.నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిరదని పేర్కొన్నారు.మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా..అన్నారం, సుందిళ్ల లో నీరు నిల్వ చేయొచ్చు కదా ?అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సిఎం... సమాధానమిచ్చారు.అతి తెలివితేటలతో మామ, అల్లుళ్లు ఒకరు స్వాతిముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు.మేడారం, అన్నారం, సుందిళ్ల... మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకు పోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు.80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతు న్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారు లకు సూచించారు. వరద పెరిగే నేపథ్యం లో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల కు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకు నేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టు ను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ, అన్నారం,సుందిల్ల ప్రాజెక్టు పునరుద్దరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సిఈ సుధాకర్ రెడ్డి, ఎస్ఈ శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీఓ గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ఊరికి దూరంగా పందులను తరలించాలి

**. రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా పందులను ఊరికి దూరంగా తరలించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీ పందుల పెంపకందారులను కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పందుల పెంపకం దారులతో గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాల అంటు వ్యాధుల వ్యాప్తికి పందులు కారణమవుతున్నందున జనావాసాల మధ్య వాటి పెంపకం చేపట్టరాదని అన్నారు. నగరంలో పందుల పెంపకం వదిలేస్తే జీవన భృతికి ఇబ్బందికి కలగకుండా కుటుంబంలో ఒకరికి ఏదేని ఒక రంగంలో శిక్షణ ఇచ్చి నైపుణ్యం పెంపొందించి ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తామని అన్నారు. వెంటనే పందులను జనావాసాల మధ్య నుండి తరలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి రామన్, పశు సంవర్ధక శాఖ రామగుండం అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీదేవి, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, నాగ భూషణం, ప్రజారోగ్య విభాగం సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్, పందుల పెంపకం దారుల సంఘం ప్రతినిధులు నరేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం యైటింక్లయిన్‌కాలనీలో పారిశుద్ధంపై ఇంటింటా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. నీలం, ఆకుపచ్చ, ఎరుపు రంగు డబ్బాల్లో ఏ రకం చెత్త వేయాలో గృహస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా వార్డు అధికారులతోపాటు ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, ఆర్‌పిలు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యందే

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యందేనని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారి అన్నారు. పెద్దపల్లి, మంథని, ధర్మారం, సుల్తానాబాద్ ఏరియాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్స్, డెంటల్ క్లినిక్స్, ల్యాబ్‌లు,డయాగ్నోస్టిక్,ఇమేజింగ్ సెంటర్‌లకు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై గురువారం అవగాహన కార్యక్రమానికి కలెక్టరేట్ సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి పొందిన వెంకట రమణ ఇన్సినిరేటర్ ఏజెన్సీ ద్వారా ఈ వ్యర్థాలను డిస్పోజ్ చేయాలని అన్నారు. ఇందుకు రెడ్, బ్లూ, ఎల్లో రంగు గల బిన్‌లను వాడాలని, వీటితో పాటు పంక్చర్ ప్రూఫ్ కంటైనర్లను కూడా నిడిల్స్, పగిలిన ఇంజక్షన్ గాజు ముక్కలు వేయుటకు వాడాలని అన్నారు. ఏజెన్సీ, ఆసుపత్రుల యజమాన్యంల ఫీడ్ బ్యాక్ తీసుకొని గ్యాప్‌లను గుర్తించి ఏజెన్సీకి, యాజమాన్యానికి సూచనలు చేశారు. ఏజెన్సీతో టైఅప్ రిజిస్ట్రేషన్ గడువు మూడు నెలల ముందే ఫీజు చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని అన్నారు. ఏయే రోజులలో ఈ వ్యర్థాలను ఏజెన్సీ వారు సేకరించే వివరాలు నమోదు చేయుటకు ఆసుపత్రి యాజమాన్యం లాగ్ బుక్ నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది మారినప్పుడు వారి వివరాలు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంనకు తెలియజేయాలని అన్నారు. కొత్తగా వచ్చిన సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఏజెన్సీ వాహనాలను ట్రాక్ చేయుటకు జిపిఎస్ ట్రాకింగ్ వివరాలు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి ఇవ్వాలని ఏజెన్సీ వారిని కోరారు. డాక్టర్లు వారి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రిలో ఎక్కడైతే బయో వ్యర్థం ఉత్పత్తి అవుతుందో అక్కడనే సెగ్రిగేషన్ చేసి (వేరు పరచి) ఈ వ్యర్థాలను ఆయా కలర్ కోడెడ్ బిన్‌లలో వేయాలని అన్నారు. ఈ బయో మెడికల్ వ్యర్థాలను మున్సిపల్ బిన్‌లలో వేయకూడదు అని అన్నారు. అలా వేసినచో మున్సిపల్ సిబ్బందికి, ప్రజలకు ఇన్ఫెక్షన్ సోకే అవకాశాలు ఉంటాయని, ఇలా ఎవరైనా చేసిన యెడల వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. వెంకటరమణ ఇన్సినరేటర్స్ ఏజెన్సీ నుండి పాల్గొన్న సతీష్ సిబ్బంది బయో మెడికల్ వ్యర్థాలను ఎలా వేరు చేయాలో వారికి వివారించారు.

# పెద్దపల్లి వార్త

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన తహశీల్దార్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



భారీ వర్షాల నేపథ్యంలో ఎల్లంపల్లి గేట్లు ఎత్తడంతో గోదావరిలో వరద ఉధృతి కారణంగా నది తీరంలో మల్కాపూర్ శివారులో నీట మునిగిన పంట పొలాలను రామగుండం తహశీల్దార్ శ్రీపాద ఈశ్వర్ గురువారం పరిశీలించారు.మల్కాపూర్ శివారులో ఉన్న రావుస్ స్కూల్‌లోకి వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా యాజమాన్యం తో మాట్లాడి విద్యార్థులను ఇండ్లకు తరలించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామి,రామకృష్ణలకు సిపిఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ పోరాటం జరిగి 25 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికే ఈ ప్రభుత్వం కూడా విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేయడానికి, ఛార్జీలు పెంచడానికి సాహసం చేయడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2020 విద్యుత్ చట్టంతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేసే సబ్సిడీలు ఎత్తివేసే పని చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. అందుకే విద్యుత్ ఉద్యమ అమరుల పోరాట స్ఫూర్తితో విద్యుత్ రంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి,పి.సునీత,టి.రవీందర్, ఎం.సాంబయ్య, కె.పురుషోత్తం, టి.లక్ష్మయ్య, నాగార్జున లక్ష్మణ్, లక్ష్మి తదితరులున్నారు.

## గట్టపల్లి లో ఘనంగా గణపతి పూజలు

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**



గణపతి నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని గట్టపల్లిలో శ్రీ మానేటి రంగనాయక స్వామి దేవాలయంలో కమిటీ చైర్మన్, విగ్రహ దాత వరిమడ్ల మాధవి రజన్ లు ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద గురువారం యువకులు, తదితరులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సతీష్ ఫిజియోథెరపిస్ట్, సత్యనారాయణ, లక్ష్మణ్, సుగుణాకర్, సది, బబ్బి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న పంది వాగు

### నిలిచిన రాకపోకలు ఇబ్బందుల్లో ప్రజలు

### ఇరువైపుల బారికేడ్లు ఏర్పాటుచేసిన పోలీసులు

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ రాగంపేట గ్రామాల మధ్యలో ఉన్న పంది వాగు భారీ వర్షాలకు పొంగి పొర్లుతుంది దీంతో నీటి ఉధృతి ఎక్కువ కావడంతో రాకపోకలు నిలిచి పోయాయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు నీటి ఉధృతి ఎక్కువగా ఉండడంతో ప్రయాణం చేస్తే ప్రమాదాలు సంభవిస్తాయని పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ ప్రజలను అప్రమత్తం చేశారు ఈ మేరకు సంఘటన స్థలానికి మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ నయాబు తహసిల్దార్ వి శ్రీనివాసు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఎస్సై నరేష్ రెడ్డి లు చేరుకొని పరిస్థితులను సమీక్షించారు పోలీసులు రోడ్డుకు ఇరువైపులా బారికెళ్లను ఏర్పాటు చేశారు నీటి ఉధృతి తగ్గేవరకు ఎవరు కూడా ఇటువైపు ప్రయాణం చేయరాదని ప్రజలను ప్రయాణికులను అప్రమత్తం చేశారు చొప్పదండి ఆర్నకొండ



రాగంపేట రేవెల్లె గోపాలరావుపేట బూరుగుపల్లి మల్యాల గ్రామాల నుండి జగిత్యాల వైపు నిత్యం ప్రజలు ప్రయాణిస్తూ ఉంటారు దీంతో అటువైపు వెళ్లాలనుకున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి గత కొన్ని ఏళ్లుగా పంది వాగుపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మొరపెట్టుకున్న అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదు అని ప్రజలు ఆరోపిస్తున్నారు గత సంవత్సరం కూడా వర్షాలకు నీటి ఉధృతి ఎక్కువ కావడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యా మని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతి నిధులు స్పందించి తక్షణమే దీనిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు

# చొప్పదండి వార్త

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు ఆయన గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ప్రభుత్వం భారీ వర్షాలకు తక్షణ చర్యలను చేపడుతుందని తెలిపారు ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు వర్షం పడ్డప్పుడు విద్యుత్తుతో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళినప్పుడు తగు సూచనలు పాటించాలని అన్నారు వర్షంలో విద్యుత్తు స్తంభాల వద్దకు వెళితే ప్రమాదాలు జరిగా అవకాశం ఉందన్నారు వినాయక మండపాలలో కూడా నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు ఇప్పటికే పోలీస్ శాఖ రక్షణ శాఖ విద్యుత్ శాఖ అధికారులు తగు సూచనలు చేశారని వాటిని తప్పకుండా పాటించాలని కోరారు

# భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

*గంగాధర,ప్రభాత వార్త:*



గంగాధర మండలం లో గురువారం రోజున కురిసిన భారీ వర్షాల కారణంగా పలు లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్,ఎస్సై వంశీకృష్ణ,ఎంపీడీవో రాము,ఎమ్మార్వో రజిత, నారాయణపూర్ రిజర్వాయర్ ను పరిశీలించి లో ప్రాంతాలను ముప్పు నకు గురికాకుండా మరియు రక్షణ చర్యలు చేపట్టేందుకు తగు సూచనలు ఇచ్చి ఎటువంటి విపత్తునైనా సమర్థవంతంగా ఎదుర్కొన్నడ గాని ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని చుచించారు. సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగింది. పూర్తిస్థాయిలో ఉధృతంగా నీరు ప్రవహించి నచో గంగాదర నుండి బూరుగుపల్లి వెళ్లే రహదారి లక్ష్మీదేవి పల్లె వద్ద గల బ్రిడ్జి వద్దకు జాగ్రత్తలు తీసుకోవాలి నీటి ప్రభావం కాఫీ గా వెళ్లడానికి పూర్తిస్థాయిలో పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. బూరుగుపల్లి ఎస్సీ కాలనీలో లోతట్టు ప్రాంతాలలో కాలనీ లోకి నీరు వచ్చిందని సమాచారంతో అట్టి ప్రాంతాలను పరిశీలించి లోతట్టు ప్రాంతాల వద్ద ఉన్న నిలువ ఉన్న నీటిని మళ్ళి చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించించడం జరిగింది. కావున భారీ వర్షాలు కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని పశువుల కాపరులు పశువులను వాగులు చెరువులకు తీసుకు వెళ్ళవద్దని అలాగే మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని ఈత కొట్టడానికి ఎవరు కూడా సహసం చేయవద్దని వరద కాలువ పూర్తి స్థాయిలో నీటి ప్రవాహం కొనసాగుతున్నద్దున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జడ్జీలు

*మల్యాల, ప్రభాతవార్త*



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని గురువారం హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు జిల్లా జడ్జి శ్రీ కుశ, జగిత్యాల రెండవ అదనపు కోర్టు జడ్జి నిక్షయ లు దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వీరికి శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు అందించి స్వామి వారి ఆశీస్సులు అందజేశారు,

# శిథిలావస్థ నివాసాలలో ప్రజలు ఉండవద్దు

### మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు

**చొప్పదండి ప్రభాతవార్త,** భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు శిథిలావస్థలో ఉన్న నివాస గృహాలలో ఉండవద్దని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు చొప్పదండి పట్టణ ప్రజలకు సూచించారు ఈ మేరకు పురపాలక సంఘం కార్యాలయంలో మేనేజర్ జూనియర్ అసిస్టెంట్లు వార్డ్ ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు వర్షాలు తీవ్ర రూపం ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు పురపాలక సంఘంలో



కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసి పలువురికి బాధ్యతలను అప్ప గించారు ముంపు ప్రాంతంలో ఎవరు ఉండరాదని సూచించారు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని లేదా పురపాలక సంఘం కు సమా చారం అందివ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్ కుమార్ జూనియర్ అసిస్టెంట్లు అంజయ్య పలువురు సిబ్బంది పాల్గొన్నారు

# కాట్నపల్లి లో తక్షణ సహాయక చర్యలు చేపట్టిన ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

*చొప్పదండి ప్రభాతవార్త,*

మండల పరిధిలోని కాట్నం పెల్లి గ్రామంలో భారీ వర్షం కురవడంతో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తక్షణ సహాయక చర్యలను చేపట్టారు గ్రామంలో భారీ వర్షం కురవడంతో శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉన్న వారిని వేరే చోటికి తరలించారు వర్షపు నీరు ఇండ్లలోకి చేరడంతో నీరు వెళ్లేలా పలు చర్యలను చేపట్టారు గ్రామంలోని అన్ని వార్డులు తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు ప్రజలకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చూస్తున్నారని ఆయన తెలిపారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతేనే బయటకు రావాలని కోరారు

# మీనాక్షి లో గణనాథునికి ఘనమైన పూజలు

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,*



కరీంనగరంలోని మీనాక్షి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గణనాథునికి ఘనంగా పూజలను అందించారు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మండపాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ మేరకు ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ రవికుమార్, సదానందం దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు

# విపత్కర పరిస్థితుల్లోనూ ఆగని 108 అంబులెన్స్ సేవలు

**చొప్పదండి ప్రభాతవార్త,** ఆపద వస్తే ప్రతి ఒక్కరికీ గుర్తుకు వచ్చేది 108 అంబులెన్స్ లు ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో నైనా, పండగలు సైతం త్యాగం చేసి సిబ్బంది 24/7 సేవల్లో ఉండి విధులు నిర్వహించడం 108 ఉద్యోగులకే సాధ్యం. అల్ప పీడన ద్రోణి తో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తుండటంతో పలు గ్రామాల్లో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలు చోట్ల వరదల్లో చిక్కుకున్న పరిస్థితి, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో 108ఉద్యోగులు సామాజిక స్ఫూర్తి, అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ వరదల్లో సైతం తమ సేవా నిరతిని చాటుతున్నారు. బుధవారం కురిసిన భారీ వర్షానికి చొప్పదండి మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా రాగం పేట బ్రిడ్జి వద్ద వరద నీటిలో సైతం పలు అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది సేవలు అందించి పలువురి అభినందనలు అందు కున్నారు. గురువారం చొప్పదండి 108 అంబులెన్స్ ను కరీంనగర్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ తనిఖీ నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండి సేవలు అందించాలని సూచించారు. విపత్కర పరిస్థితుల్లో సిబ్బంది సేవలు అమూల్యం:జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో నైనా, పండుగల సమయంలోనూ సిబ్బంది సేవలే ప్రథమ ప్రాధాన్యంగా కుటుంబంతో గడిపే సమయాన్ని సైతం త్యాగం చేసి సేవలు అందించడం హర్షణీయం అని, సిబ్బంది సేవలు అమూల్యం అని అన్నారు.



# ఆన్లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

## మహిళా శిశు సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం

రుద్రంగి ప్రభాత వార్త:



రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆన్లైన్ ద్వారా ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సుల తరగతులను నిర్వహించడం జరుగుతుందని, ఆన్లైన్‌తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం అన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారంరుద్రంగి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ బోనాల రోజతో కలిసి మహిళా శిశు సంక్షేమ అధికారిపి. లక్షీ మ్రరాజం సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పిల్లలకు కార్పోరేట్ స్థాయి నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావడానికి విద్యార్థులకుమార్గదర్శకం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోకేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వనిత, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షం నేపథ్యంలో అత్యవసరమైతేనే బయటికి రావాలి

### -ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండలంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉధృతంగ ాప్రవహిస్తున్నాయి. ఈ పరిస్థితిని పరిశీలించేందుకు మండలంలోని మూల వాగు పరిసర ప్రాంతాలను ఎస్సై ప్రశాంత్ రెడ్డి మండలంలోని వట్టి మల్ల. బావుసాయిపేట మామిడిపల్లి నిమ్మ పెల్లి గ్రామాలలోని మూల వాగు పరిసరప్రాంతాలనుసందర్శించారు. కల్వర్టులు, వాగులు వద్ద వరద ముప్పు ఉండటంతో బారికేడ్లు, తాడులు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. సిబ్బందిని నియమించి, పహారా కట్టేలా సూచనలు ఇచ్చారు. గ్రామస్థులు జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ఘనంగా ప్రారంభమైన గణేష్ నవరాత్రోత్సవాలు

చందుర్తి,ఆగస్టు 28: ప్రభాతవార్త:



చందుర్తి మండలంలోని పలు గ్రామాల్లో శ్రీగణేష్ నవరాత్రి ఉత్స వాలు బుధవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. గ్రామాల్లో యువ జన సంఘాలు, కుల సంఘాల, ఆధ్వ ర్యంలో పలు వీధుల్లో అందంగా మంటపాలను ముస్తాబు చేసి వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రతి ష్టించారు. గ్రామాల్లో గణేష్ విగ్రహాల ప్రతిష్టాపనతో పండగ వాతా వరణం నెలకొంది,ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కొలువుదీరిన గణనాధులు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల వ్యాప్తంగా బుధవారం గణపతి నవరాత్రి ఉత్స వాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి వాడలో లంబోధరుడి విగ్ర హాలు రంగురంగుల వి ద్యుత్ కాంతులతో అందంగా అలంకరించిన మండపాల్లో కొలువుదిరాయి. కొలువైన విఘ్నేశ్వరుడికి భక్తులు పూజారులచే విశేష పూజలందించారు. గణపతి బప్పా మోరియా నామస్మరణతో ఊరూవాడా మారుమో గుతున్నాయి. మండలంలోని గూడూరు గ్రామంలో ప్రతి వాడలోను యువజన సంఘాలు, కుల సంఘాలు, చిన్నపిల్లలు, విభిన్న రూపాల్లో వినాయకుడు విగ్రహాలు ప్రతిమలను మండపాల్లో ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం భక్తులు విగ్నేశ్వరుడి విగ్రహాలు, ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు వినాయకుడి మండపాల వద్ద పూజలు చేశారు. అందరిని చల్లగా చూడాలని ఆ గణనాధున్ని ప్రార్థించారు.

## పంచాయత్ రాజ్ ఏఈకి సన్మానం

చందుర్తి ఆగస్టు 28 ప్రభాతవార్త:




చందుర్తి మండల పంచాయత్ ఏఈ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు ఈనెల 30వ తేదీన పదవీ విరమణ పొందుతున్న నేపథ్యంలో సను గుల గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా పని చేస్తున్న నేపథ్యంలో సనుగుల గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏగోళం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, దాదాపు రెండు సంవత్సరాలు గ్రామ ప్రత్యేక అధికారిగా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడడని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధ, ఎంపీఓ ప్రదీప్, నాయకులు జవ్వాజి నాగరాజు, బొంత సురేందర్ రావు, బొడిగెఅనిల్, రాజు,రాధారపు రాజు, బో ల్లిపెల్లి చిరంజీవి, శనిగరపు స్వామి, బోర్ల వినోద్, పంచాయతీ కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం

చందుర్తి ఆగస్టు 28 ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా విద్యను అందించడానికి ప్రవేశపెట్టిన ఆన్ లైన్ తరగతులను జిల్లా సంక్షేమ అధికారి లక్మరాజం గురువారం పరిశీలించారు, చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆన్లైన్ ద్వారా ఐఐటి నీట్ ఫౌండేషన్ కోర్సుల తరగతులను నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షణ చేస్తూ ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేస్తున్నారు. ఇందులో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ బోనాల రోజా చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో ఆన్లైన్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటు న్నటువంటి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు, ఆన్లైన్ బోధనలో పిల్లలకు ఎదురవుతున్న ఇబ్బందుల ను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమాన్ని మరింత మెరుగ్గ నిర్వహించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు . పిల్లలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందుబాటులో తీసుకొని రావడానికి సూచనలు ఇచ్చారు, అలాగే పిల్లలతో ముచ్చటించి బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గురించి, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

చందుర్తి, ఆగస్టు 28: ప్రభాతవార్త:



భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చందుర్తి మండల వ్యాప్తంగా చెరువులు కుంటలు,నిండుకుండలా ప్రవహిస్తున్నాయి.గురువారం చందుర్తి సర్కిల్ సీఐ వెంకటేశ్వర్లు మండలంలోని మల్యాల, బండపల్లి,మూడపల్లి, ఎన్గల్ గ్రామాల్లోని లో లెవెల్ బ్రిడ్జిలను నుండి ప్రవహించే వరద ఉధృతిని పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్ష ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వంతెన పైన ముందస్తుగా హెచ్చరిక బోర్డుల ఏర్పాటుకు తోడు, రైతులు ఇబ్బందులు పడకుండా తాడును అమర్చారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సిబ్బందినీ సూచించారు. సిఐ వెంట ఎస్సై జిల్లెల రమేష్ ఉన్నారు.

## ఓటర్ల జాబితా జిపిలో ప్రదర్శన

ప్రభాతవార్త కొనరావుపేట:



ఓటర్లు తమ ఓటు నమోదు జాబితాను గ్రామపంచాయతీలో ప్రచురించామని వాటి అభ్యంతరాలను ఈ నెల 30లోపు పంచాయతీ కార్యదర్శి కీ తెలపాలని ఎంపీడీవో శంకర్ రెడ్డి తెలిపారు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ బూత్ మండల ఓటర్ జాబితాల లిస్టును అమర్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మొత్తం మండలంలో 35,225 ఓటర్లు ఇందులో పురుషులు 17,180 స్త్రీలు 18045 ఉన్నారు మొత్తం మండలంలోని పోలింగ్ స్టేషన్లో 238 ఉన్నాయని తెలిపారు సెప్టెంబర్ 2 లోపల మీ ఓటర్ నమోదు చేసుకోగలరు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం పి ఓ అరిఫ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పరవళ్ళు తొక్కుతున్న మూలవాగు జలాశయం

ప్రభాతవార్త కొనరావుపేట:



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి కొనరావుపేట మండలం నిమ్మ పెల్లి మూలవాగు జలాశయం నిండుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు జలాశయాన్ని పరిశీలించిన తాసిల్దార్ వరలక్షి మ్మ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూల వాగు పరిసరాల ప్రాంతాల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని రైతులు పంట పొలాల వద్దకు వెళ్లేట ప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్లవద్దని ఆమె తెలిపారు

# ఉప్పొంగుతున్న గోదావరి బ్యాక్ వాటర్ తో మునిగిపోయిన పంట పొలాలు

- వరద భయంతో ముంపు ప్రాంతాల ప్రజలు
- అప్రమత్తం చేస్తున్న అధికారులు
- గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్

**మంథని ,ప్రభాతవార్త:**





గత రెండు రోజులుగా గోదావరి పరివాహక ప్రాంత ఎగువ భాగంలో కురుస్తున్న భారీ వర్షాల తో మంథని ప్రాంతంలోని గోదావరి నది ఉప్పొంగి ప్రవహించడంతో బ్యాక్‌వాటర్ ప్రభావంతో మంథని ప్రాంతంలోని శివారు పంట పొలాలు నీటిలో మునిగిపోయాయి. గురువారం సాయంత్రం నుండి గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ పక్కనే ఉన్న బొక్కల వాగు బ్యాక్ వాటర్ రావడంతో మంథని పట్టణ శివారులోనీ గోదావరి నది వెళ్లే దారిలో ఉన్న పంట పొలాలు అదే విధంగా ఎక్లాస్పూర్ గ్రామ శివారులోని వాగు బ్యాక్‌వాటర్ తో పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. అధికారుల హెచ్చరికలతో మంథని శివారులోని మాతా శిశు ఆసుపత్రి లోని పేషెంట్లను పరికరాలను మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా గోదావరి బ్యాక్‌వాటర్ క్రమక్రమంగా పెరుగుతుండటంతో గతం లో గోదావరి వరదలతో దెబ్బతిన్న భయంతో ముందస్తుగా మంథని పట్టణ శివారు ప్రాంతం లోని వ్యాపారస్తులు తమ తమ దుకాణంలోని సరుకులను ముందు జాగ్రత్తగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. గురువారం రాత్రి వరకు మంథని పట్టణ శివారులోని శ్రీపాద కాలనీ, సూరయ్య పల్లె శివారు లోని మాతాశిశు ఆసుపత్రి వరకు గోదావరి బ్యాక్‌వాటర్ చేరుకుంది. గోదావరి ప్రాంతం నుండి భారీగా వరద నీరు రావడంతో ఈప్రాంత వాసులు వరద భయంతో జంకుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి

**లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలీ**
**జిల్లా కలెక్టర్**

**మంథని రూరల్ , ప్రభాతవార్త :**





గోదావరి నది వరద కుదిరితే క్రమక్రమంగా పెరుగుతుండటంతో గోదావరి పరివాహక ప్రాంత మైన మంథని ప్రాంతంలోని ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లాకలెక్టర్ కోయశ్రీ హర్ష అన్నారు. గురువారం ఆయన మంథనిమండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎరువుల చెక్ పోస్ట్, మంథని మున్సిపాలిటీకి సంబంధించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఎంపిక చేసిన స్థలాన్ని, మంథని పట్టణ హెడ్ క్వార్టర్ లో ఉన్న పుష్కర ఘాట్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం మంథని పురపాలక కార్యాలయంలో అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అడవి సోమనపల్లి గ్రామంలో 223 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా 193 బేస్మెంట్, 90 గోడల స్థాయి, 60 స్లాబ్ దశలో ఉన్నాయని తెలిపారు. చివరి దశలో ఉన్న 50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని , సిబ్బంది షిఫ్ట్ పద్ధతిలో నియమించాలని, అక్రమ యూరియా రవాణా ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. మంథని మున్సిపాలిటీ సంబంధించి ఏక్లాస్ పూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ లో సేగ్రిగేషన్ షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. గోదావరి నదిలో భారీ వరదలు వస్తున్న నేపథ్యం లో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ ప్రాజెక్టుల నుంచి విడుదల చేస్తున్న అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని పట్టణంలోమున్సిపల్ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో ఆస్తిపన్ను వసూలు ఇంప్రూవ్ చేసుకోవాలని, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజులు 100 శాతం వసూలు చేయాలని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరిగిన వెంటనే కూల్చి వేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకన్న, రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ కుమార స్వామి, ఎంపిడిఓ శశి కళ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## కార్మికులకు లాభాల వాట చెల్లించాలి

**నాగేల్లి సాంబయ్య**

**రామగిరి , ప్రభాతవార్త:**



సింగరేణి ఉద్యోగులకు 202425 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలపై 35 వాటా చెల్లించాలని, పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో రామగుండం డివిజన్ 3 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలు ధరింపచేసి మేనేజర్లకు, ఇంజనీర్లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసి మరియు ప్రభుత్వ సంఘం ఐఎన్టీయూసీ కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందాయని అన్నారు. నిత్యం కార్మికుల కోసం పనిచేసే టీబీజీకేఎస్ మరొకసారి కార్మిక హక్కుల రక్షణకు కొత్త హక్కుల సాధనకు పెండింగ్ హక్కుల పరిష్కారం దిశగా దశలవారి పోరాటం చేపట్టిందని అందులో భాగంగా గురువారం నల్ల బ్యాడ్జీలతో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరుసటి రోజు జనరల్ మేనేజర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ రెండవ తేదీ కొత్తగూడెంలో ధర్నా నిర్వహించి సమస్యల సాధనకు కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా సాంబయ్య పేర్కొన్నారు. ఆర్ జి త్రీ ఏరియాలోని ఓసిపి వన్, ఓసిపి 2, ఎ ఎల్ పి గని కార్మికులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరేన్ సాయి పట్టుకున్నారు. మండలంలోని ఖమ్మంపల్లి మానేరు నుంచి ఎపి 15 ఎహెచ్ 4406 నెంబర్ గల ట్రాక్టర్ లో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్‌ను ముత్తారం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరంగా కేసులుంటాయని హెచ్చరించారు.

## శివాలయంలోకి భారీగా వరద నీరు

**రామగిరి ,ప్రభాతవార్త:**



వందలఏళ్లు చరిత్ర కలిగినటువంటి రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందినశ్రీ ఉమామహేశ్వర ఆలయంలో గురువారం భారీగా వరద నీరు చేరుకుంది. ఉదయం కురిసిన చిన్నపాటి వర్షానికే శివాలయంలోకి మునుపె న్నడు లేనివిధం గా వరదనీరు చేరుకుంది. వందల ఏళ్ళచరిత్ర కలిగినటువంటి ఈ ఆలయంలో ఎన్ని వర్షాలు కురిసిన ఆలయంలోకి వరద నీరు చొరబడిన దాఖలాలు లేవు. ఇటీవల నిర్మించిన నూతన సీసీ రోడ్డు కారణంగా సైడుకు డ్రైనేజీ లేకపోవడం ప్రధాన కారణం. కల్వచర్ల కమాన్ నుండి లొంక కేసారం వరకు నూతనంగా నిర్మించి న సీసీ రోడ్డు ఎత్తుగా ఉండడంతో ఇరువై పులా మొరంతోపాటు డ్రైనేజీలు ఉండాల్సి న అవసరం ఎంతైనా ఉంది. కానీ పలు కారణాలతో సిసి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం ఇంతవంకు కాకపోవడంతో చిన్నపాటి వర్షానికే వరద నీరు కాస్త ఆలయాన్ని చుట్టు ముట్టాయి. ఆలయంలోకి వరదలు రావడం ఇదే మొదటిసారి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇలాంటి సందర్భం మళ్ళీ రాకముందే ఇప్పటికైనా సీసీ రోడ్డుకు ఇరువైపులా పైపు లైన్లు వేసి, డ్రైనేజీలు నిర్మించాలని స్థానికులు, ప్రజలు కోరుతున్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి :ఎస్సై శేఖర్ రెడ్డి

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని కాచాపూర్ గ్రామంలో వినాయకుని విగ్రహం వద్ద అర్చకునితో పూజ నిర్వహించారు. అనంతరం గద్దపాక కాచాపూరు తాడికల్ మొలంగూర్ గ్రామాలలో పర్యటించి ఉత్సవ కమిటీ నిర్వాహకులకు విధి విధానాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఊకంటి మధుకర్ ఊకంటి రవీ తిరుపతి రెడ్డి శ్రీధర్ శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాల వినాయక నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## దరియాపూర్‌లో మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్స్

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో 6 నుంచి ఇంటర్మీడియ మొదటి సంవత్సరం వరకు స్పాట్ అడ్మిషన్స్ ఇస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టడీ సర్టిఫికేట్, టిసి, ఆధార్ జిరాక్స్‌ను మోడల్ స్కూల్‌లో ఈ నెల 30లోగా సమర్పించి చేరాలని సూచించారు. అడ్మిషన్లు ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ ఆధారంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బాలికలకు 9వ తరగతి నుంచి హాస్టల్ వసతి కూడా ఉందని పేర్కొన్నారు.

## పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ స్టీల్ బ్యాంక్ పంపిణి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండలంలోని రైతు వేదికలో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వార మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేస్తున్న స్టీల్ బ్యాంకు పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో మహిళా సంఘాలకు స్టీలు బ్యాంకును మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల మండలంలోని 17 గ్రామైఖ్య సంఘాలకు స్టీల్ బ్యాంక్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత నియోజక వర్గంగా హుస్నాబాద్ నియోజక వర్గాన్ని తీర్చిదిద్దేందుకు మీరందరు కూడా స్టీల్ పాత్రలను వాడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నం మంజుల, హుస్నాబాద్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, తహసీల్దార్ ఎం రమేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి మధుసూదన్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవి కుమార్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రజిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు రజిత, మండల సమాఖ్య ఓబిలు, సీసీలు, వివోఏలు, వివో ఓబిలు, సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో పెరిగిన గోదావరి నీటిమట్టం

**-ఆక్సాయి పల్లె వద్ద మునిగిన లో లెవెల్ వంతెన**
**-ధర్మపురి-జగిత్యాల మధ్య నిలిచిన రాకపోకలు**
**-ఎస్పీతో కలిసి మునిగిన వంతెనను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ధర్మపురి, ప్రభాతవార్త:

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతోపాటు కడెం ప్రాజెక్టు నుండి నీటిని వదలడంతో ధర్మపురి గోదావరి నది నీటిమట్టం భారీగా పెరిగింది. స్థానిక సంతోషిమాత దేవాలయం మెట్లు మునిగి ఒడ్డు పైకి నీరు రావడంతో తీర ప్రాంత ప్రజల్ని అధికారులు అప్రమత్తం చేశారు. అలాగే మండలంలోని అక్సాయి పల్లె గ్రామ సమీపానగల లో లెవెల్ వంతెన మునిగిపోవడంతో ధర్మపురి, జగిత్యాల మధ్య రాకపోకలు గురువారం నిలిచిపోయాయి. అత్యవసరమున్న ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా



ప్రయాణించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు గోదావరి తీర ప్రాంతాన గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లు గోదావరి తీర ప్రాంతం తో పాటు మునిగిన లో లెవెల్ వంతెనను పరిశీలించి ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా అప్రమత్తంగా ఉండాలని స్థానిక అధికారులను ఆదేశించారు.

# కొలువు దీరిన వినాయకుడు.. కోలాహలంలో భక్తులు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా భక్తుల కోలాహలం మధ్య వినాయక చవితి ఉత్సవాలు భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల వినాయకుని విగ్రహాలు కొలువు దీరగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల కోలాహలం, వేదపండితుల మంత్రోచ్ఛరణలు, భజన సంకీర్తనల నడుమ మండల వ్యాప్తంగా గణనాథుడు పూజ లాందుకుంటున్నాడు. పాత గూడూరు గ్రామంలో చొప్పదండి విజయ్ అధ్వర్యంలో వినాయకునికి యువత ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గుల్లకోట, చర్లపల్లి తో పాటు పలు గ్రామాల్లో మండల వ్యాప్తంగా యువత కుల సంఘాలు ఆధ్వర్యంలో పలు ఆకృతుల్లో కొలువుదీరిన వినాయకునికి భక్తులు కుడుములు, ఉండ్రాళ్లు, లడ్డూలు, పండ్లు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. చక్కటి సెట్టింగులతో ఏర్పాటు చేసిన లంబోదరుని మండపాలు భక్తులను కనువిందు చేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణలో బాలలు అందరూ కలిసి పలు చోట్ల చిన్న చిన్న మట్టి విగ్ర హాలు, దర్శనమిస్తున్నాయి.

## మోతాదుకు మించి రైతులు ఎరువులను వాడకూడదు

ధర్మపురి, ప్రభాతవార్త:



వ్యవసాయ సాగులో రైతులు ఎరువులను మోతాదుకు మించి వాడకూడదని సస్యరక్షణ శాస్త్రవేత్త డా.ఎం రాజేంద్రప్రసాద్ రైతులకు సూచించారు. కరీంనగర్ లోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో వాతావరణ ఆధారిత పురు గులు, తెగుళ్లపై సమగ్ర సస్యరక్షణ చర్యలపై గురువారం రైతులకు అవగాహనతో పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పత్తి పంటలో వచ్చే చీడపీడల లక్షణాలు, అనుకూల పరిస్థితులు, వాటి నివారణ చర్యలపై పలు సూచనలు అందించారు. అలాగే మరో శాస్త్రవేత్త మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మోతాదుకు మించి ఎరువులు వాడితే భూసారం తగ్గిపోతుందని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలతో వ్యవసాయం సాగు చేస్తే పంటల దిగుబడి అధికంగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజకుమార్, ఏఈఓ అజయ్ తదితరులున్నారు.

## వైభవంగా వినాయక చవితి వేడుకలు

**-కొలువుదీరిన గణనాథుడు**

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండగ వేడుకల్ని బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. గణేష్ భక్త మండలి సభ్యులు గత కొన్ని రోజులుగా గణేష్ మండపాలను ఆకర్షణీయంగా అలంకరించారు. గణపతి ప్రతిమలను మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆయా మండపాలలో ప్రతిష్టించారు. ఉదయం నుండి రాత్రి వరకు మండపాలలో భక్తిపరమైన సందడి కనిపించింది. మండపాలలోని గణనాథుడికి వేద పండితులచే పూజలు జరిపించగా, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

## బుగ్గారం మండల కేంద్రంలో ఘనంగా గణనాధుని పూజలు

బుగ్గారం ప్రభాతవార్త:



28జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం శేకల్ల గ్రామంలో వినాయక చవితి సందర్భంగా మాజీ తాజా సర్పంచ్ వెల్కటూరి మమత రమేష్ శేకల్ల గ్రామంలో గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం గ్రామ ప్రజలు ఎటువంటి సమస్యలు రాకుండా మండల ప్రజలు శేకల్ల గ్రామ ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రత్యేక పూజలు జరిపించారు పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు ప్రజలకు అందజేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మండల మాజీ తాజా జెడ్పిటిసి బాదినేని రాజేందర్**

బుగ్గారం ప్రభాతవార్త 28:



జగిత్యాల జిల్లా ధర్మపురి బుగ్గారం మండల ప్రజలకుఅప్రమత్తంగాఉండాలని నదులు, వాగులు, చెరు వులు, కల్వర్టులు బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళ వద్దు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండి కరెంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దుచిన్నపిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వదు రైతులు తమ పంట పొలాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించండి భారీ వానలు వరదలు కురిసే నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు పాటించాలి అని కోరారు

# ధర్మపురి వార్త

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



వినాయకచవితి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రతి గ్రామం లోని ఆలయాలతో పాటు, ప్రధాన వీధుల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్టించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల లో ఆలయాలతో పాటు మండపాలను పోటాపోటీగా ఏర్పాటు చేసి మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించి ఉత్సాహభరితంగా పండుగను జరుపుకున్నారు. బుధవారం మహిళలు మంగళహారతు లతో యువతి, యువకుల నృత్యాలతో వినాయక విగ్రహాలను మండపాల వద్దకు తరలించారు మండపాలలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నేపథ్యంలో పలు పార్టీలకు చెందిన నాయకులు విగ్రహాల వితరణకు ఆసక్తి చూపారు. మండలంలో 110 గణేష్ మండపాలు ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్టించారు. వినాయక మండపాల వద్ద నిర్వహణ కమిటీ సభ్యులు ఎప్పుడూ ఉండాలని వినాయక మండపాల కమిటీ సభ్యులకు ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి సూచించారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎస్సై కిరణ్ కుమార్ ప్రజలను కోరారు. గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున గురువారం మద్దులపల్లి , శాలపల్లి, లింగాపూర్ గ్రామాలలో అధికారులు పర్యటించి వాగుల ప్రవాహాన్ని, లోతట్టు ప్రాంతాలను, చెరువుల నీటిమట్టాన్ని పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున చెరువుల వద్దకు వెళ్ళవద్దని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కల్వర్టుపై నిలిచిన నీరు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని నల్లగుట్ట వద్ద జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై ఉన్న డి 64 కాలువ కల్వర్టుపై నీరు నిలిచి వాహనదారులకు ఇబ్బందుల అవుతుండటంతో గమనించిన మాజీ వైసీపీ ఆవుల సత్యం గురువారం జెసిపి తో కల్వర్టు పైన ఉన్న చెత్తను తొలగించి నీటిని తొలగించారు. వాహనదారులు ,పాదచారులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, కోమల జలంధర్, సామల వీరస్వామి, చెవులమద్ది సంతోష్,ఎరవేని కన్ను, మాగేని రవి పాల్గొన్నారు.

# మోదీ దేశ బడ్జెట్‌ను నిర్మల సీతారామన్ చేతిలో పెట్టారు

-మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారు

-మహిళలకు ఉచితంగా ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ

-కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని, అవకాశమిస్తే అన్ని రంగాల్లోనూ రాణిస్తారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. “ఏ ఇంట్లోనైతే మహిళలకు ఇంటి తాళం చెవి అప్పగిస్తారో ఆ ఇల్లు బాగుపడుతుందన్నారు.దేశ ప్రధాని నరేంద్రమోదీ 50 లక్షల 65 వేల కోట్ల రూపాయల దేశ బడ్జెట్ ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతిలో పెట్టడంవల్లే ఆర్థిక ప్రగతిలో మన దేశం పరుగులు పెడుతోందన్నారు.11వ స్థానం నుండి 4వ స్థానానికి చేరుకుందని తెలిపారు. నరేంద్రమోదీ మహిళల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. బుధవారం కరీంనగర్ లోని కోర్టు చౌరస్తా వద్ద 15 మంది నిరుపేద మహిళలకు కాలుష్యరహితమైన ఎలక్ట్రిక్ ఆటోలను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉచితంగా పంపిణీ చేశారు. ఒక్కో ఆటో విలువ రూ.3.5 లక్షలు, అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీతో తయారు చేశారు. స్టీల్ రూఫ్ తో తయారు చేసిన ఆటో డబుల్ స్పీకర్ ఎఫ్ఎం వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. పెట్రోల్/డీజిల్ ఆటోల ఖర్చుతో పోలిస్తే 70 నుండి 80 శాతం తక్కువ ఖర్చు ఆదా అవుతుంది.కార్పొరేట్ రెస్పాన్స్ బిలిటీ ఫండ్ (సీఆర్ఎఫ్) నిధులతో ఈ ఆటోలను కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని నిరుపేద మహిళలకు అందజేయడం జరిగిందన్నారు. 15 మంది మహిళల్లో 10 మందికిపైగా పీజీ, బీటెక్ విద్యను పూర్తి చేసిన వారే కావడం విశేషమన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో 15 మంది మహిళలకు 2



నెలలపాటు ఉచితంగా శిక్షణనివ్వడంతోపాటు డ్రైవింగ్ లైసెన్సులు అందించిన అనంతరం ఆ మహిళలకు కలెక్టర్ పమేలా సత్పతి, మాజీ మేయర్ సునీల్ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బండి సంజయ్ ఆటోలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూఏ కుటుంబంలో మహిళ చేతికి డబ్బు ఇస్తారో ఆ కుటుంబం బాగుపడుతుందన్నారు.తొలి ఆర్థిక మంత్రి కూడా నిర్మలా సీతారామనే,అందుకే ఆర్థిక ప్రగతిలో దేశం పరుగులు పెడుతోందన్నారు.విదేశాంగ మంత్రిగా తొలిసారి తెలంగాణ చిన్నమ్మ సుష్మస్వరాజ్ కు అవకాశం కల్పిస్తే అద్భుతంగా పనిచేశారు. ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్మ రాష్ట్రపతిగా అవకాశమిచ్చారు. ఆర్మీసహా త్రివిధ దళాల్లో ఆఫీసర్లుగా మహిళలకు అవకాశం కల్పించిన ఘనత మోదీదే. అందుకే ఆపరేషన్ సింధూర్ లో మహిళా కమాండెంట్ల పాత్ర మీకు తెలిసిందే. కరీంనగర్ జిల్లా పరిపాలనా బాధ్యతలను మహిళ(కలెక్టర్ పమేలా సత్పతి) చేతిలో పెట్టినం. వినూత్న ఆలోచనలతో ప్రజలకు ఉపయోగపడే పనులెన్నో చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ మహేశ్వర్, డి.ఎం.ఎస్.వి.కే మేనేజర్ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

# నది తీర ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం

-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త:



భారీ వర్షాల కారణాలతో గోదావరి నది ప్రవాహం పెరిగినందని,తీర ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణాలతో పాటు ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీరు వదలడంతో ధర్మపురి గోదావరి నది ప్రవాహం పెరిగి నది ఒడ్డు పై నుండి నీరు ప్రవహిస్తుండంతో మంత్రి లక్ష్మణ్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,ఎస్పీ అశోక్ కుమార్ తోపాటు స్థానిక అధికారులతో కలిసి గోదావరి తీర ప్రాంతాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంతో గోదావరి నది ప్రవాహం పెరిగిందని ప్రజలు ఎవరు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. నీతిపారుదల శాఖ అధికారులతో మాట్లాడడం జరిగిందని, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నీటిని వదిలిపెట్టారని, నది ప్రవాహం తగుముఖం పడుతుందని అన్నారు. అలాగే గోదావరి నది పైప్రాంతాల్లో వర్షాలు కురిస్తే నది ప్రవాహం పెరిగే అవకాశం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. తీర ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ముందు జాగ్రత్తగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఫంక్షన్ హాల్స్ తో పాటు ఇతర భవనాల్లో తాత్కాలికంగా నివాసం ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇట్టి విషయంలో తీర ప్రాంత ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. మంత్రి వెంట స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ఐలు ఉదయ్ కుమార్, రవీందర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డిజె సౌండ్‌లు వాడితే కఠిన చర్యలు తప్పవు

-మండపాల్లో నాణ్యమైన విద్యుత్ పరికరాలు వినియోగించాలి : పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజే లు నిషేధమని, ఎవరైనా వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని, నవరాత్రుత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ సూచించారు. గురువారం విలేకరులతో ఏసీపి మాట్లాడారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచేలా పండగలను జరుపుకోవాలని, శాంతి భద్రతలకై ప్రతీ ఒక్కరూ సహకరించాలని అన్నారు. . నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిరంతర నిఘా ఉంటుందన్నారు. నిరంతరం ప్రతి విగ్రహం వద్ద బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదని, అలాగే జూదాన్ని నిర్వహించరాదని, బలవంతపు చందాలు తీసుకోరాదన్నారు. గణేషుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలని, ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు.విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలని, ప్రమాదం జరగకుండా



చూసుకోవాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్నిప్రమాదాలు జరగకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని, ప్రజలు అలాంటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా, అబద్దమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్‌ను అనుసరించాలని కోరారు. వీరితోపాటు సీఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ఎస్సై జె లక్ష్మణరావు పాల్గొన్నారు

## హుజురాబాద్ బల్దియా కార్యాలయంలో

# కమీషనర్ పెండ్లి రోజు వేడుకలు

■ సర్వత్రా విమర్శల వెల్లువ...

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో గత మూడు, నాలుగు రోజులుగా దంచికొడుతున్న వర్షంతో రాష్ట్ర ప్రభుత్వం, ఆయా జిల్లాల అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో సతమతమవుతుంటే కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి ఆదేశాలు పక్కనపెట్టి గురువారం ఆఫీస్ సమయంలో హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ కేంసారపు సమ్మయ్య కమీషనర్ కార్యాలయంలోనే తన వివాహ వేడుకల సందర్భంగా కేక్ తీసుకువచ్చి కమీషనర్ బల్ల పై పెట్టి సిబ్బందిని తన దగ్గర ఉంచుకోని చప్పట్ల మధ్యన కేక్ కట్ చేసిన సంఘటన హుజురాబాద్ పట్టణంలో సర్వత్రా విమర్శలు వెల్లువవుతున్నాయి. బాధ్యత గల ఒక ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్ ఆఫీస్ సమయంలో తన సొంత వ్యక్తిగతమైన పెండ్లీరోజును పురస్కరించుకొని సిబ్బంది యొక్క పనులకు ఆటంకం కలిగించి ప్రభుత్వ కార్యాలయంలోనే కేక్ కట్ చేయడం రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని జిల్లా ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. సమ్మయ్య హుజురాబాద్ పట్టణంలో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమై ఉండగా పట్టణంలో ఎన్నో చిరకాల సమస్యలు తిష్ఠ వేసి పట్టణ ప్రజలను వర్షాలు పడ్డ సమయంలో పట్టణ ప్రజలను అతలాకుతలం చేస్తుండగా కమీషనర్ సమ్మయ్య తన వివాహ వేడుకలను నిర్వహించుకోవడం పై కరీంనగర్ జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ పెండ్లీ రోజు వేడుక సంఘటన కార్యాలయంలో నిర్వహించడం పై సర్వత్రా అపహస్యం పాలువుతున్నది.

## వరల్డ్ ఛాంపియన్

# తానిపర్తి చికితకు ఘన స్వాగతం

-వరల్డ్ ఛాంపియన్ పెద్దపల్లి నివాసి కావడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికితకు ఘన స్వాగతం లభించింది. అండర్ 21 కేటగిరి ఫైనల్‌లో కొరియాకు చెందిన పార్క్ యేరీన్‌పై విజయం సాధించి స్వర్ణ పతకం చేజిక్కించుకున్న పెద్దపల్లి నియోజకవర్గ ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత మొదటి సారిగా హైదరాబాద్‌కి వచ్చిన సందర్భంగా రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిడి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికితకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్చరీ విభాగంలో ప్రపంచ యూత్ ఛాంపియన్‌గా నిలిచిన చికిత పెద్దపల్లి నివాసి అయినందుకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యం

**టిబిజికెఎస్ ఏరియా ఆసుపత్రి ఫిట్ సెక్రటరీ అప్సర్ పాషా**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అసాధారణ జాప్యం చేస్తుందని టిబిజికెఎస్ ఏరియా ఆసుపత్రి ఫిట్ సెక్రటరీ అప్సర్ పాషా అన్నారు.సింగరేణి ఏరియా ఆసుపత్రి ఎసిఎంఓకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవ లాభాలపై 35శాతం వాటాను ప్రకటించాలని, కార్మికులకు ఆదాయపు పన్నును రద్దు చేయాలని,అలవెన్స్ లపై ఆదాయపన్నును యాజమాన్యమే చెల్లించాలని డిమాండ్ చేశారు.



అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డ్ కి వెళ్లిన కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలని, 24 నెలల సర్వీస్ కాలపరిమితిని 36 నెలలకు పెంచాలన్నారు.వేలం పాటతో సంబంధం లేకుండా సింగోణికినూతన బొగ్గుగనులు కేటాయించాలన్నారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి న 43 వేల కోట్ల రూపాయల బకాయిలను కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు,మంత్రులు తక్షణమే ఇప్పించాలని డిమాండ్ చేశారు.మెడికల్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్‌లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలన్నారు.35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో 10వ తరగతి సర్టిఫికేట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.మారుపేర్లతో పనిచేస్తూ అన్‌ఫిట్ అయినా కార్మికుల పిల్లలకు వన్‌టైం సెటిల్మెంట్ ప్రకారం ఉద్యోగాలు ఇచ్చి వారిని ఆదుకోవాలన్నారు.జులై నెలలో ఫిట్‌ఫర్ సేమ్‌జాబ్ ఉత్తర్వులుఇచ్చిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ ఫిట్(ఇన్వాలిడేషన్) చేయాలన్నారు.కొత్త ట్రాన్స్ఫర్ పాలసీని రద్దు చేయాలని, ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు

## కోట్ల విలువ జేసే భూమి కబ్జాకు గురైనా పట్టించుకునే నాథుడు కరువు

**బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని మార్కండేయ కాలనీ నడి బొడ్డున పోచమ్మ మైదానం లాగా కోట్లు విలువ చేసే భూమి కబ్జాకు గురైన పట్టించుకునే నాథుడు కరువయ్యాడని బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.677 సర్వే నెంబర్‌లో కార్పొరేషన్ కార్యాలయాన్ని,ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డును ఆనుకొని ఉన్న సింగరేణి భూమి కబ్జాదారుల చేతిలో పడి దొంగ రిజిస్ట్రేషన్స్ చేసుకొని కబ్జాకు గురైందని, అప్పటి సింగరేణి అధికారులు,రెవెన్యూ అధికారులు చేతివాటం వలన దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, రెవెన్యూ అధికారులు పట్టించుకొని వాస్తవాలు బయటకు తీసి కోట్లు విలువ చేసే సింగరేణి భూమిని కాపాడాల్సిన అవసరం ఎంత్కైనా ఉందన్నారు. కబ్జాదారులు ఎవరో...దొంగ రిజిస్ట్రేషన్స్ చేసుకున్నది ఎవరో...బయట పెట్టాల్సిన అవసరం సింగరేణి ఎస్టేట్ అధికారులు,రెవెన్యూ అధికారులు సర్వే చేయించి,దర్యాప్తు చేయించి వాస్తవాలు బయట పెట్టాల్సిందిగా డిమాండ్ చేశారు.వాస్తవాలు బయట పెట్టని యెడల భారతీయజనతాపార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై శ్రావణ్ కుమార్**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుల్తానాబాద్ ఎస్సై సిహెచ్ శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం మండలం లో నీ పలు మానేరు వాగు ప్రాంతాలను ఎస్సై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానేరు పరివాహక ప్రాంతం ఉద్ధృతం గా ప్రవహిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ లోని లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజ లెవరు వాగు దాటే ప్రయత్నాలు చేయవద్దని రైతులు పొలాలకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ఇసుక కొరకు ట్రాక్టర్ల ఓనర్లు, డ్రైవర్లు ఎవరు మానేరు వాగు లోకి వెళ్ళవద్దని చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని బర్ల, గొర్ల మేకల కాపర్లు రైతు కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక వర్షాల ద్వారా ప్రాణ ఆస్తి నష్టాలు వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని శిథిల అవస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు నివసించవద్దని మానేరు పరివాహక ప్రాంతం చుట్టుపక్కల ఉన్నవారు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని సూచించారు. ప్రజలు ఎవరు కూడా అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటకు రాకూడదని కోరారు. ఏమైనా సంఘటనలు జరిగితే పోలీసులకు తెలపాలి పేర్కొన్నారు.

## గణేషునికి వినతి అందజేసిన ఎబివిపి నేతలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం పెండిరగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని గణేషునికి ఎబివిపి నాయకులు గురువారం వినతి అందజేశారు.ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అజ్ఞానం తొలగించి,తగిన బుద్ధి చెప్పి విద్యార్థులకు పెండిరగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్,స్కాలషిప్స్ విడుదల చేసే లాగా దీవించేలాని వినాయకున్ని వేడుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని న్నారు.. విద్యార్థులకు 8వేల కోట్ల పైచిలుకు ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ పెండిరగ్‌లో ఉంచిందని అన్నారు. దీంతో విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విదార్థుల దగ్గరి నుండి వసూలు చేసుకోవాల్సి న పరిస్థితి ఏర్పడిరదన్నారు. జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో వసతులు సరిగా లేని కారణంగా అద్దె భవనంలో విద్యార్థులుఇరుకిరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని తద్వారా నాణ్యమైన భోజనం అందడం లేదని, దీనికి ప్రభుత్వ వైఫల్యం మే కారణమని ఆరోపించారు. వెంటనే ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని, విద్యారంగం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్, అరవింద్, రాజు తదితరులున్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య విజ్ఞప్తి చేశారు. సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిని నాయకుల బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పేషంట్లను కలిసి వారి సమస్యలు తెలుసుకుని, అనంతరం సూపరింటెండెంట్ శ్రీధర్‌తో మాట్లాడి ఆసుపత్రికి కావాల్సి న సౌకర్యాలను తెలిపారు. ఆసుపత్రికి రోజుకు సుమారు 900 మంది వివిధ ఆరోగ్య సమస్యలతో వస్తున్నారని, వారంరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రిలో ఎంఆర్ఐ, టిసి స్కానింగ్ లేదని, న్యూరో స్పెషలిస్ట్ గుండె సంబంధిత డాక్టర్లు కూడా లేరని, వారిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆసుపత్రికి 2నూతన అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సారయ్య, కల్లెపల్లి అశోక్, నాయకులు శ్రావణ్ కుమ్మరి నవీన్, సూరజ్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి గనులు, డిపార్ట్‌మెంట్లపై నల్లబ్యాడ్జీలతో నిరసన

**అధికారులకు వినతులు**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిబిజికెఎస్ ఆధ్వర్యంలో ఆర్జీ 2 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లపై నల్లబ్యాడ్జీలు ధరించిన గురువారం నిరసన తెలిపారు. అనంతరం ఆయా గని అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ మాట్లాడుతూ వాస్తవ లాభాలను ప్రకటించి వాటిపై 35 శాతం లాభాలను కార్మిక వర్గానికి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా 100శాతం మెడికల్ ఇన్వాల్యుడేషన్ చేయాలన్నారు. గత మెడికల్ బోర్డులో ఏడు నెలలుగా జీతాలు లేకుండా ఫిట్ కాబడిన కార్మికులందరికీ మరొక్కసారి మెడికల్ బోర్డుకు పిలిచి అన్‌ఫిట్ చేయాలన్నారు. సింగరేణి ప్రాంతంలోని గనులను వేలం వేయకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని, అదేవిధంగా పలు సమస్యలను పరిష్కరించాలని, డిమాండ్లను నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి బేతి చంద్రయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఐ.సత్యం, కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర కమిటీ సభ్యులు మామిడి తిరుపతి, రవితేజ, హరిప్రసాద్, బొడ్డు రమేష్, మల్లేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు వెంకటేష్, శశాంక్, శ్రీనివాస్, తిరుపతి, సుందర్, నాయకులు రాములు, లింగారెడ్డి, సంపత్ రెడ్డి, కొమురయ్య ,అశోక్, రాజేశం, సంతోష్, రామ్ చరణ్, రాకేష్, బాపు తదితరులున్నారు.

## వినాయక మండపానికి రూ.10వేల రేకులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ గాదె సుధాకర్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామంలో గొల్లవాడకు సంబంధించిన వినాయక విగ్రహ మండపానికి కాంగ్రెస్ కో ఆర్డినేటర్ గాదె సుధాకర్ చిన్నారి హవిజ్ఞ జన్మదినాన్ని పురస్కరించుకొని రూ.10వేల విలువ జేసే రేకులను అందజేశారు.అనంతరం మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటు వల్ల నవరాత్రోత్స వాల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతున్నదని, యువతతోపాటు ప్రజలంతా సన్మార్గంలో నడవడానికి మార్గం సుగమం అవుతున్నదని,మానవ జన్మకు ఆధ్యాత్మికత ఆలోచనలే సార్థకతను చేకూరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మర్రి రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సామల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు గెల్లు కుమార్, మెండే మధు, గుడికందుల గురువయ్య, గెల్లు కుమార్, గెల్లు కుమార్, మెండే రమేష్, మెండే మల్లయ్య, శ్రీరాముల సత్తయ్య, బొద్దుల రవి, బొద్దుల శ్రీనివాస్, మెండే కిష్టయ్య, మెండే లక్ష్మణ్, గంగాధరి గణేష్, గుర్రాల సజన్ తదితరులున్నారు.

## మండలంలో కొలువుదీరిన గణనాథులు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త.**



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో బుధవారం గ్రామాల ముఖ్య కూడలి వద్ద గణనాథుని మండపాలలో కొలువుదేరాడు ఆయా గ్రామాల ప్రజలు ఈ సందర్భంగా గణనాథుని ఘనంగా పూజలు చేసి తమ మొక్కలు తీర్చుకున్నారు తమకు విఘ్నాలు రాకుండా చూడాలని ఆ గణనాథుని వేడుకున్నారు నిర్వాహకులు గణనాథ మండపాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తాహసిల్దార్ విజయకుమార్

**లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు.**

**వెల్దిలో ప్రధాన రహదారిపై కుంగిన కల్వర్టు.**

**మానకొండూర్, ప్రభాతవార్త:**






మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానకొండూరు మండల తాహసిల్దార్ విజయ్ కుమార్ అన్నారు. గురువారం మానకొండూర్ సీఐ సంజీవ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి అధికారితో కలిసి తహసీల్దార్ విజయ్ కుమార్ మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి లోతట్టు ప్రాంతలను పర్యవేక్షించారు. భారీ వర్షాలకు మానకొండూరు నుండి వెల్ది గ్రామానికి వెళ్లే ప్రధాన దారిలో గల లెవెల్ కల్వర్టు రోడ్డు పూర్తిగా కుంగిపోయింది. దీంతో రహదారిపై వాహనాలు వెళ్లకుండా భారీ కెట్లను అధికారులు ఏర్పాటు చేశారు. రానున్న 48 గంటలు వర్షాభావ సూచనలు ఉన్నందున ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని సూచించారు, పిల్లలను చెరువులు కుంటల వద్దకు వెళ్లకుండా చూసుకోవాలని, విద్యుత్ స్తంభాలను తాకకూడదని, లోతట్టు ప్రాంతాల్లో ఉంటే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలకు మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి లోయర్ డ్యామ్ లోకి వస్తున్న అధిక వరద చేరుతుండడంతో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతుందని, శుక్రవారం ఉదయం తొమ్మిది నుండి పది గంటల మధ్య సమయంలో స్పిల్వే వరద గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలే అవకాశం ఉన్నందున ప్రాజెక్టు దిగువన నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు సామాన్య జనం మానేరు నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేసారు. మండల ప్రజలకు ఎలాంటి సమస్యలున్న తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# గణనాథునికి అంగరంగ వైభవంగా పూజలు

**పాల్గొన అడిషనల్ కలెక్టర్ వేణు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



గణేష్ నవరాత్రుత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవాలయ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన గణనాథునికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు, ఉద్యోగ, ఉపాధ్యాయుల జెఎసి చైర్మన్, ఆలయ సంఘం చైర్మన్ బొంకూరి శంకర్ గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పూజలకు జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, బొంకూరి శంకర్, కార్యదర్శి పిస్క సత్యనారాయణ సతీసమేతంగా పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఆస్థాన అర్చకులు రంగాచార్యులు ఈ పూజలు ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జివోల పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, ఆలయ కోశాధికారి శ్రీకాంత్, సరిత, రాజ్ కుమార్, జిల్లా పంచాయితీ సెక్రటరీ సంఘం అధ్యక్షులు నుశాంత్ రావు, శ్రీనివాస్, సురేష్ తదితరులున్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి

**మానకొండూర్ సీఐ సంజీవ్‌కుమార్**

**మానకొండూర్, ప్రభాతవార్త:**




గణేష్ నవరాత్రి ఉత్సవాలను మండల ప్రజలు భక్తులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మానకొండూరు సిఐ సంజీవ్ అన్నారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో సిఐ మాట్లాడుతూ.. మండలం లోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల నిర్వహకులు ఆన్ లైన్ లో తప్పని సరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వినాయక నవరాత్రులను యువతభక్తి శ్రద్ధల తో నిర్వహించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిరంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ చేపట్టుతామన్నారు. తప్పనిసరిగా వినాయక మండపంలో రోజు రాత్రి యువకులు నిద్రించాలని సూచించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే100 సమాచారం అందించాలన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు గణేష్ చతుర్థి వేడుకల సందర్భంగా విగ్రహ స్థాపన, శోభాయాత్రలు నిర్వహించుకోవడానికి అనుమతుల కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసులు ప్రత్యేకంగా పోలీస్ పోర్టల్ https://policeportal.tspolice.gov.in/ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే సదుపాయాన్ని కల్పించారని, ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు ఎవరైనా ఈ లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకుని అనుమతులను పొందవచ్చని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సులభతరంగా అనుమతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గణేష్ మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చేయవద్దని నిర్వాహకులకు సీఐ సూచించారు.

# గణేశ్ మంటపాలు ఏర్పాటు పై పోలీస్ శాఖ నిబంధనలు

**సీఐ సదన్ కుమార్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**



చిగురుమామిడి పోలీస్‌స్టేషన్ పరిధిలో తిమ్మాపూర్ సీఐ జీ సదన్ కుమార్ ఆధ్వర్యంలో, ఎస్ఐ ఆర్. సాయికృష్ణ సమక్షంలో మండల వ్యాప్తం గా నెలకొల్పబోయే గణేశ్ విగ్రహాల నిర్వాహక శాంతి కమిటీ సమావేశం మంగళవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పోలీస్ శాఖ పలు సూచనలు చేసింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేశ్ విగ్రహాల ప్రతిష్టాపన, నవరాత్రులు, నిమజ్జన సమయంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలక్ట్రిక్ వైర్లు, కనెక్షన్లు జాగ్రత్తగా తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలని కోరారు. ప్రతి గణేశ్ మండపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. డీజేలు పూర్తిగా నిషేధం చేయబడ్డాయని, ఎవరు నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలందరూ శాంతి యుత వాతావరణంలో, గణేష్ నవరాత్రుల వేడుకలు జరుపుకోవాలని, ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు మండపాలలో తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, 17 గ్రామాల గణేష్ విగ్రహ మంటపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టపల్లి లో ఘనంగా గణపతి పూజలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



గణపతి నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని గట్టపల్లిలో శ్రీ మానేటి రంగనాయక స్వామి దేవాలయంలో కమిటీ చైర్మన్, విగ్రహ దాత వరిమడ్ల మాధవి రజన్ లు ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద గురువారం యువకులు, తదితరులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సతీష్ ఫిజియోథెరపిస్ట్, సత్యనారాయణ, లక్ష్మణ్, సుగుణాకర్, సది, బబ్బి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బషీర్బాగ్ విద్యుత్ ఘటనలో అమరులైన వారికి నివాళులు

**సిపిఐ కార్యదర్శి పిట్టల సమ్మయ్య**

**శంకరపట్నం, ప్రభాతవార్త:**




మండల మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం లో గురువారం సిపిఐ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో బషీర్ బాగ్ విద్యుత్ ఘటనలో అమరులైన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆగస్టు 28 న టిడిపి హయాంలో విద్యుత్ పోరాటాలకు అమరులైన విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామి రామకృష్ణ పోలీసుల కాల్పుల్లో మరణించిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. టిడిపి ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు అన్యాయం చేసిందని ఇప్పుడున్న ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్క్ యూనియన్ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు రేగుల కుమార్ కోశాధికారి గోదారి లక్ష్మణ్ పార్టీ కార్యవర్గ సభ్యులు బూర్తుల శ్రీనివాస్ పిట్టల రామస్వామి మార్కొండ నరసయ్య సురేష్ కుమార్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మానకొండూర్ ,ప్రభాతవార్త:**



మానకొండూరు మండల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రామిడీ తిరుమల్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మానకొండూరు మండల కేంద్రంలోని పల్లె మీది బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేపట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవీంద్ర చారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేత, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి మండల రైతులకు, ప్రజల స్పందిస్తున్న సేవలను కొనియాడారు. తిరుమల్ రెడ్డి రాబోయే రోజుల్లో మండల ప్రజల ఆశీస్సులతోఉన్నత పదవులు పొందాలని, ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఓదెలు, మండల కాంగ్రెస్ నేతలు గోపు శ్రీనివాస్ రెడ్డి, రాజలింగం, సహదేవ్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, మండల నాయకులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ ముక్కెర సతీష్ కుమార్

**మానకొండూర్ ,ప్రభాతవార్త:**



మానకొండూరు మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన ముక్కెర సతీష్ ను యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా నియమించినట్లు గురువారం తెలిపారు. గంగిపల్లి గ్రామానికి చెందిన ముక్కెర సతీష్ గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేస్తున్న సేవలను పార్టీ గుర్తించి సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా నియమించినట్లు తెలిపారు. ఈ నియమకానికి సహకరించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజిత్ , మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు కు , కాంగ్రెస్ నేతలకు ముక్కెర సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయ బావిలో యువకుడి శవం

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలోని ఓ వ్యవసాయ బావిలో గాలి పెల్లి ఆంజనేయులు (35) అనే యువకుడి శవం లభించినట్లు గురువారం స్థానికులు తెలిపారు.